ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక



ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 25 జూన్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 96 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## లోక్‌సభ సమావేశాలు ప్రారంభం



## తెలంగాణలో రహదారుల అభివృద్ధికి
# సహకరించండి

విజయవాడ 6 లేన్ల రహదారిని వెంటనే చేపట్టాలి

ఉప్పల్ ఫ్లై ఓవర్ పనులు త్వరగా పూర్తి చేయాలి

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో చర్చించిన మంత్రి కోమటిరెడ్డి





**న్యూఢిల్లీ,జూన్24(అక్షరం న్యూస్):**
రోడ్లు, రహదారుల అభివృద్ధి కోసం కేంద్రం ప్రవేశపెట్టిన 'భారత్ మాల' స్థానంలో కొత్త విధానం రాబోతోందని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. దిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని జాతీయ రహదారుల అభివృద్ధి, తదితర అంశాలపై చర్చించినట్లు చెప్పారు. హైదరాబాద్-విజయవాడ హైవేను 6 లైన్ల రహదారిగా మార్చాలని కోరాం. ఉప్పల్-ఘట్‌కేసర్ మధ్య రహదారి 40 శాతమే పూర్తయింది. ఈ విషయం మంత్రి వద్ద ప్రస్తావించగా..

## వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు
# సాగుతాం

గత పదేళ్ల అనుభవం..సభ్యుల సహకారంతో ప్రజలకు సేవ

140కోట్ల ప్రజల ఆకాంక్షలు గుర్తెరిగి పనిచేస్తా

రాజ్యాంగానికి అనుగుణంగా పాలన సాగిస్తా

విపక్షాలు కూడా ప్రజల పక్షాన బలంగా నిలబడాలి

పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ప్రధాని మోడీ వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,జూన్24(అక్షరం న్యూస్):**
వికసిత్ భారత్ సంకల్పం, కొత్త లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగుతామని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. తమ పదేళ్ల పాలనానుభవం, కొత్త సభ్యుల ఆకాంక్షలు, దేశ ప్రజల ఆశల మేరకు ముందుకు సాగుతామని అన్నారు. మరింత కఠన శ్రమతో దేశానికి సేవచేస్తానని మోడీ ప్రకటించారు. కొత్త పార్లమెంటు భవనంలో లోక్‌సభ సమావేశాలు సోమవారం ప్రారంభం అయిన సందర్భం గా మోడీ మీడియాతో మాట్లాడారు. లోక్ సభ సభ్యులకు ప్రధాని మోడీ స్వాగతం పలికారు. ఇది చాలా పవిత్రమైన రోజు

## విద్యుత్ ఉత్పత్తి యూనిట్లను
# సిద్ధం చేయండి

అధికారులను ఆదేశించిన డిప్యూటి సిఎం భట్టి

**శ్రీశైలం,జూన్24(అక్షరం న్యూస్):**

శ్రీశైలం ప్రాజెక్టు ఎడమగట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో అన్ని యూనిట్లను త్వరితగతిన సిద్ధం చేసి విద్యుత్ ఉత్పత్తి చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. హైడల్ ప్రాజెక్టును ట్రాన్స్‌కో సీఎండీ రిజ్వీ, మాజీ సీఎంజీ హెచ్ అశోక్ కుమార్, హైడల్ డెరెక్టర్ వెంకట్‌రాజన్, సీఎంజీ హెచ్‌ఆర్ అజయ్‌తో కలిసి విద్యుత్ కేంద్రం సర్వీస్ బేలో పర్యటించారు. నాలుగో యూనిట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ప్రాణాలు కోల్పొయిన అమరులకు నివాళులు



# భారీగా బదిలీలు



**హైదరాబాద్, జూన్ 24 (అక్షరం న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం సోమవారం భారీస్థాయిలో 40 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. మరో ఇద్దరు ఐపీఎస్ అధికారులు, ఒక ఐఎఫ్ఎస్ అధికారి, ఒక నాన్-కేడర్ అధికారిని బదిలీ చేసి పోస్టింగులు ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం జీవో (నంబర్ 876) జారీ చేశారు. 1998 బ్యాచ్ సీనియర్ ఐఏఎస్, పంచాయతీరాజ్, గ్రామీణాభ్రివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సందీపకుమార్ సుల్తానియాకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిచ్చింది. ఆయనను ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శిగా నియమించింది. ప్రణాళిక శాఖ అదనపు బాధ్యతలు అప్పగించింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు మరో ముఖ్యకార్యదర్శిని నియమించే వరకూ ఆ బాధ్యతల్లో కొనసాగాలని ఆదేశించింది. హెచ్‌ఎండీఏ మెట్రోపాలిటన్ జాయింట్ కమిషనర్ ఆమ్రపాలికి.. జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించింది.

## గనులు, పర్యావరణం
# రెండు కళ్లు!

ఖనిజ రంగంలో ఆత్మనిర్భరత సాధిస్తాం: కిషన్ రెడ్డి



# నేతన్నలవి సర్కారు హత్యలే

ఉపాధిలేక ఉసురు పోతున్నా ఆదుకోరా?

బాధిత కుటుంబాలకు 25 లక్షల పరిహారమివ్వాలి

తెలంగాణలో మళ్లీ సమైక్యరాష్ట్రం నాటి సంక్షోభం

గత ప్రభుత్వంపై కక్షతో నేతన్నలను బలిపెట్టొద్దు

సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ

**హైదరాబాద్, జూన్ 24 (అక్షరం న్యూస్):**
చేనేత కార్మికులవి ఆత్మహత్యలు కాదని, అవి సర్కారు హత్యలేనని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఉపాధి లేక నేత కార్మికులు ఉసురు తీసుకుంటున్నా సర్కారు ఆదుకోదా? అని ధ్వజమెత్తారు. బలవన్మరణాలకు పాల్పడిన నేతన్నల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంపై ఉన్న అక్కసును ప్రజలపై తీర్చుకోవద్దని, ప్రభుత్వం



## హైకోర్టును ఆశ్రయించిన కేసీఆర్



**హైదరాబాద్, జూన్ 24 (అక్షరం న్యూస్):**
మాజీ ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ సోమవారం తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. రైలు రోకో సందర్భంగా తనపై నమోదైన కేసుకు సంబంధించి కేసీఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రజాప్రతినిధుల కోర్టులో ఉన్న కేసును కొట్టేయాలని ఆ పిటిషన్‌లో కేసీఆర్ కోరారు.

# తెలంగాణలో రహదారుల అభివృద్ధికి సహకరించండి

రహదారి పనులు త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఉప్పల్–ఘట్‌కేసర్ ఫ్లై ఓవర్ టెండర్లు రద్దు చేసి కొత్త టెండర్లు పిలవాలని గడ్కరీ ఆదేశించారు. మంగళవారం కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, భూపేంద్ర యాదవ్‌ను కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరాం అని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. తెలంగాణలో ఓటు షేర్ పెంచుకున్నాని సుస్థిర పాలన అందిస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. 2018 నుంచి రీజనల్ రింగ్ రోడ్ పై చర్చ జరుగుతుంది కానీ ముందుకు కదలడం లేదని చెప్పారు. తమ ప్రభుత్వం వచ్చాక రీజనల్ రింగ్ రోడ్ ఎన్నికల కోడ్ వల్ల ఆలస్యం అయ్యిందని తెలిపారు. హైదరాబాద్ విజయవాడ రహదారిని 6 లైన్ల రహదారిగా మర్చాలని రోజుకి 60 వేల వాహనాలు తిరుగుతాయని చెప్పారు. 17 ప్రమాద జోన్లను గుర్తించామని తెలిపారు. త్వరగా హైదరాబాద్ – విజయవాడ రహదారిని 6 లైన్ల రహదారి పనులు చేపట్టాలని కోరామని అన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు కోసం ప్రత్యేక సమావేశం పెడతామని చెప్పారని తెలిపారు. 16 రోడ్ల పెండింగ్ లో ఉన్నాయని నూతన జాతీయ రహదారుల కోసం మరో సమావేశం ఏర్పాటు చేస్తామని వెల్లడించారని అన్నారు. ఉప్పల్ – ఘాట్ కేసర్ ఫ్లయ్ ఓవర్ టెండర్లు రద్దు చేసి కొత్త టెండర్లు పిలవాలని అధికారులకు నితిన్ గడ్కరీ ఆదేశాలు జారీ చేశారని అన్నారు. రేపు కిషన్ రెడ్డిని కలుస్తానని తెలిపారు. వచ్చే మూడేళ్లలో రీజనల్ రింగ్ రోడ్డు, విజయవాడ – హైదరాబాద్ 6 లైన్ల రహదారిని పూర్తి చేస్తామని చెప్పారు. ఇకపోతే తెలంగాణలో ఓటు షేర్ పెంచుకున్నాం.. సుస్థిర పాలన అందిస్తున్నామని అన్నారు. హైదరాబాద్ విజయవాడ రహదారిని 6 లైన్ల రహదారిగా మార్చాలన్నారు. రోజుకూ 60 వేల వాహనాలు తిరుగుతాయని, 370 చోట్ల ప్రమాద జోన్లను గుర్తించినట్లు తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి సహకరిస్తామని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తెలిపారన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌ను మర్యాద పూర్వకంగా కలుస్తామని, రేపు కిషన్ రెడ్డిని కలుస్తామని తెలిపారు. భుపెంద్ర యాదవ్‌తో అటవీ పర్యావరణ అనుమతుల గురించి చర్చిస్తామన్నారు. తెలంగాణ ఎంపీల ప్రమాణస్వీకారానికి హాజరవుతునట్లు తెలిపారు. తాను అభిపవృద్ధి పనుల కోసం వచ్చానని స్పష్టం చేశారు. నేషనల్ హైవే నిధులు ఎక్కువగా తెలంగాణకు ఇవ్వాలని కోరామన్నారు.

## వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతాం

అని పేర్కొన్నారు. 140 కోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేరస్తామని, సామాన్య ప్రజల కలలు సాకారం చేస్తామని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తామన్నారు. మూడోసారి సేవచేసే భాగ్యాన్ని ప్రజలు కల్పించారని, సభ్యులందరినీ కలుపుకొని వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకుంటామని మోడీ వివరించారు. ప్రజలు మా విధానాలను విశ్వసించారని, సరికొత్త విశ్వాసంతో కొత్త సమావేశాలు ప్రారంభిస్తున్నామని, రాజ్యాంగానికి గౌరవం ఇచ్చి నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల స్వప్నం నెరవేర్చే సంకల్పం తీసుకున్నామని, రేపటితో అత్యయిక పరిస్థితి 50 ఏళ్లు పూర్తివుతుందని, అత్యయిక పరిస్థితి ఒక మచ్చ అని, 50 ఏళ్ల క్రితం జరిగిన పొరపాటు పునరావృతం కాకూడదని మోడీ తెలిపారు. 18వ లోక్‌సభ తొలి సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సభ్యులంతా ఇప్పటికే పార్లమెంట్ భవనానికి చేరుకున్నారు. ఇక వరుసగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న నరేంద్ర మోదీ కూడా పార్లమెంట్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మోదీ మీడియాతో మాట్లాడారు. దేశానికి మూడోసారి సేవచేసే భాగ్యాన్ని కల్పించినందుకు ప్రజలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. 'ప్రపంచంలో అతిపెద్ద ఎన్నికల పక్రియ నిర్వహించాం. 65 కోట్ల మంది ఓటర్లు ఈ పక్రియలో పాల్గొన్నారు. మా విధానాలకు, అంకితభావానికి జనామోదం లభించింది. ప్రజలు మాకు వరుసగా మూడోసారి సేవచేసే అవకాశం కల్పించారు. ఇది చాలా పవిత్రమైన రోజు. కొత్త సభ్యులకు స్వాగతం. కొత్త ఆశలు, కొత్త ఉత్సాహంతో ముందుకు సాగాలి. అందరి సహకారంతో భరతమాత సేవలో పాల్గొంటాం. కొత్త లక్ష్యాలను చేరుకోవడానికి మనమంతా కృషి చేయాలి. 2047 వికసిత్ భారత్ సంకల్పం, లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా సాగుతాం. రాజ్యాంగానికి గౌరవం ఇస్తూ నిర్ణయాలు తీసుకుంటాం. కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతాం. భారత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా కృషి చేస్తాం' అని మోదీ తెలిపారు. ఎమర్జెన్సీ ద్వారా ప్రజాస్వామ్యంపై పడిన మచ్చకు 50 ఏళ్లు అని ప్రధాని మోదీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అప్పట్లో ప్రజలను జైళ్లలో వేసినట్లు చెప్పారు. 50 ఏళ్లకిందట జరిగిన తప్పు మరెవరూ చేయకూడదన్నారు. మూడో దఫాలో మూడు రెట్లు అధికంగా పనిచేస్తామని ఈ సందర్భంగా మోదీ పునరుద్ఘాటించారు. జనహితం కోసం సభ్యులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. 18వ లోక్‌సభలో విపక్షం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వ్యాఖ్యానించారు. ఉదయం పార్లమెంట్‌కు చేరుకున్న ప్రధాని మోదీకి కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్వాగతం పలికారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత తొలిసారిగా లోక్‌సభ ఎంపీల ప్రమాణస్వీకారం మన కొత్త పార్లమెంట్ భవనంలో జరగనుంది. ఈ శుభ సమయాన కొత్తగా ఎన్నికైన సభ్యులకు స్వాగతాభినందనలు తెలియజేస్తున్నా. ప్రజలు మా విధానాలను విశ్వసించారు. దేశానికి మూడోసారి సేవ చేసే భాగ్యాన్ని ప్రజలు కల్పించారు. సరికొత్త విశ్వాసంతో నేడు కొత్త సమావేశాలు ప్రారంభిస్తున్నాం. రాజ్యాంగానికి గౌరవం ఇచ్చి నిర్ణయాలు తీసుకుంటాం. ప్రజల స్వప్నం నెరవేర్చే సంకల్పం తీసుకున్నాం. ఈ సందర్భంగా విపక్ష ఎంపీలకు చురకలంటించారు. ఈ దేశానికి మంచి, బాధ్యతాయుతమైన విపక్షం అవసరం. ప్రజాస్వామ్య మర్యాదను కాపాడేలా, సామాన్య పౌరుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతిపక్షాలు నడుచుకుంటాయని ఆశిస్తున్నా. డ్రామాలు, ఆటంకాలను ప్రజలు కోరుకోవట్లేదు. నినాదాలు ఆశించట్లేదు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు విపక్షాలు కూడా సహకరించాలని ప్రధాని హితవు పలికారు.

## తెలంగాణకు 2.70 లక్షల ఇళ్లు మంజూరు చేయండి

కేంద్రమంత్రి ఖట్టర్‌కు సిఎం రేవంత్ వినతి



న్యూఢిల్లీ: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం తన ఢిల్లీ పర్యటనలో భాగంగా బిజీ బిజీగా గడిపారు. అందులో భాగంగా కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఈ ఆర్థిక సంవత్సరంలో బీఎల్‌సీ మోడల్‌లో తెలంగాణకు 2.70 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్రమంత్రి ఖట్టర్‌కు సీఎం విజ్ఞప్తి చేశారు. అలాగే నిరుపేదలకు వారి సొంత స్థలాల్లో 25 లక్షల ఇళ్లు నిర్మించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిన విషయాన్ని మంత్రి ఖట్టర్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఇక రాష్ట్రంలో తాము నిర్మించదలచిన 25 లక్షల ఇళ్లలో 15 లక్షల ఇళ్లు పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలోకి వస్తాయని.. వాటిని లబ్దిదారు ఆధ్వర్యంలోని వ్యక్తిగత గృహ నిర్మాణం (బీఎల్‌సీ) పద్ధతిలో నిర్మించనున్నట్లు కేంద్ర మంత్రికి రేవంత్ వివరించారు.

ఆర్థిక సంవత్సరంలో బీఎల్‌సీ మోడల్‌లో తెలంగాణకు 2.70లక్షల ఇండ్లను మంజూరు చేయాలని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రిని సీఎం ఆయన నివాసంలో సోమవారం కలిశారు. పేదలకు సొంత స్థలాల్లో 25లక్షలు ఇండ్లు నిర్మించాలని నిర్ణయించిందని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయించిన ఇండ్ల 15లక్షల ఇండ్లు పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలోకి వస్తాయని.. వాటిని లబ్దిదారు ఆధ్వర్యంలోని వ్యక్తిగత ఇండ్ల నిర్మాణం పద్ధతిలో నిర్మించనున్నట్లు మంత్రికి వివరించారు. ప్రధానమంత్రి ఆవాస యోజనను (పట్టణ)–పీఎంఏవై (యూ) కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం తీసుకున్నందున, 2024–25 సంవత్సరానికి పీఎంఏవై (యూ) కింద మంజూరు చేసే ఇంటి నిర్మాణ వ్యయం నిధులు పెంచాలని, రాష్ట్రంలో తాము నిర్మించే ఇళ్లను పీఎంఏవై (యు) మార్గదర్శకాల ప్రకారం నిర్మిస్తామని వివరించారు. పీఎంఏవై (యూ) కింద ఇప్పటి వరకు తెలంగాణకు 1,59,372 ఇళ్లు మంజూరు చేసి రూ.2,390.58 కోట్లు గ్రాంట్‌ను ప్రకటించారని సీఎం గుర్తు చేశారు. అయితే, ఇందులో ఇప్పటి వరకు కేవలం రూ.1,605.70 కోట్లు మాత్రమే విడుదల చేశారని.. మిగతా నిధులు విడుదల చేయాలని కోరారు. స్మార్ట్ సిటీ మిషన్ కింద చేపట్టే పనులు పూర్తి కానుందున మిషన్ కాల పరిమితిని 2025, జూన్ వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీ మిషన్ కింద తెలంగాణలో వరంగల్, కరీంనగర్ నగరాల్లో పనులు చేపట్టినట్లు ఆయన కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మిషన్ కింద వరంగల్‌లో 45 పనులు పూర్తయ్యాయని.. రూ.518 కోట్ల వ్యయంతో చేపట్టిన మరో 66 పనులు కొనసాగుతున్నాయన్నారు. కరీంనగర్‌లో 25 పనులు పూర్తయ్యాయని, రూ.287 కోట్ల వ్యయంతో చేపట్టిన 22 పనులు కొనసాగుతున్నాయని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. స్మార్ట్ సిటీ మిషన్ కాల పరిమితి ఈ ఏడాది జూన్ 30తో ముగుస్తోందని, ప్రజా ప్రయోజనార్థం పనులు ముగిసే వరకు మిషన్ కాలపరిమితిని మరో ఏడాది పొడిగించాలని కోరారు.

## లోక్‌సభ సమావేశాలు ప్రారంభం

**కార్యాక్రమాలు ప్రారంభించిన ప్రోటెమ్ స్పీకర్ భర్తహరి**

**కొత్త పార్లమెంట్ భవనంలో సభ్యుల ప్రమాణం**

**తొలుత ప్రమాణం చేసిన ప్రధాని మోదీ**

**తదుపరి మంత్రులు రాజ్‌నాథ్,అమిత్ షా, గడ్కరీ, శివరాజ్ ప్రమాణాలు**

**రాహుల్ వయనాడ్‌కు రాజీనామాను స్పీకర్ ఆమోదించినట్లు ప్రకటన**

న్యూఢిల్లీ,జూన్ 24 : 18వ లోక్‌సభ తొలి సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్.. కార్యక్రమాలను ప్రారంభించారు. సభ్యులు రాజ్యాంగం మేరకు నడుచుకోవాలని సూచించారు. ఎన్నికలన సభ్యుల జాబితాను లోక్‌సభ సెక్రటరీ సభ ముందుంచారు. అలాగే రాహుల్ గాంధీ వయనాడ్‌కు రాజీనామా చేసినట్లు ప్రకటించారు. అనంతరం సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు భర్తృహరితో రాష్ట్రపతిభవన్‌లో ప్రోటెం స్పీకర్‌గా రాష్ట్రపతి ముర్ము ప్రమాణం చేయించారు. లోక్‌సభాపక్ష నేతగా ప్రధాని మోదీ తొలుత ఎంపీగా ప్రమాణస్వీకారం చేశారు. ఆయన పోడియం వద్దకు రాగానే ఎన్డీయే కూటమి సభ్యులంతా మోదీ, మోదీ అంటూ నినాదాలు చేశారు. అనంతరం నామినేటెడ్ ప్యానల్ స్పీకర్లు ప్రమాణం చేశారు. అయితే విపక్ష ఎంపిలు కొందరు ఇందుకు ముందుకు రాలేదు. అనంతరం కేంద్రమంత్రులు, ఇతర సభ్యులతో ప్రొటెం స్పీకర్ లోక్‌సభ సభ్యులుగా ప్రమాణం చేయించారు. మంత్రుల్లో తొలుత రాజ్‌నాథ్ సింగ్ తరవాత అమిత్ షా, గడ్కరీ, శివరాజ్‌సింగ్ చౌహాన్‌లు వరుసగా ప్రమాణం చేశారు. తొలిరోజు 280 మంది ఎంపీలు ప్రమాణం చేయనున్నారు. మిగిలిన వారితో మంగళవారం ప్రమాణస్వీకారం చేయిస్తారు. అనంతరం స్పీకర్ ఎన్నికకు నామినేషన్ కార్యక్రమం ప్రారంభమవుతుంది. 26న స్పీకర్ ఎన్నిక పూర్తవుతుంది. 27న రాజ్యసభ కూడా ప్రారంభం కానుంది. అదే రోజు ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించ నున్నారు. విపక్ష ఇండియా కూటమి ఎంపీలు పార్లమెంటు సముదాయంలోని పాత భవనం వద్ద కలుసుకుని, అక్కడి నుంచి నూతన భవనం వరకు ర్యాలీగా వచ్చారు. మొన్నటివరకు మహాత్మాగాంధీ విగ్రహం ఉన్న ప్రాంతంలో రాజ్యాంగం చిరు ప్రతులను చేతపట్టుకుని కొంతసేపు నిరసన చేపట్టారు. అనంతరం వీరంతా ఒకేసారి లోక్‌సభకు వెళ్లారు. సభ ప్రారంభం కాగానే కేరళలోని వయనాడ్ స్థానానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన రాజీనామాను స్పీకర్ ఆమోదించారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన రెండు స్థానాల్లోనూ రాహుల్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. అనంతరం వయనాడ్‌ను వదులకుని రాయ్‌బరేలీ ఎంపీగా కొనసాగాలని ఆయన నిర్ణయించుకున్నారు.



## గనులు, పర్యావరణం రెండు కళ్లు!

న్యూఢిల్లీ, జూన్ 24 (అక్షరం న్యూస్: గనుల తవ్వకం, పర్యావరణ పరిరక్షణ దేశానికి రెండు కళ్లలాంటివని, వీటికి తాము సమ ప్రాధాన్యమిస్తామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం ఢిల్లీలో కీలకమైన, తక్కువగా లభించే ఖనిజాల (క్రిటికల్ మినరల్) గనుల నాలుగో విడత వేలాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. 'కొత్త గనుల చట్టం వచ్చాక గనుల వేలానికి తీసుకున్న నిర్ణయంలో భాగంగా.. ఇప్పటివరకు 3 విడతల వేలం పూర్తయింది. నాలుగో విడత వేలం మొదలైంది. ఈ కొత్త చట్టం అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తాం. ఈ రంగం ఆర్థికంగా రాష్ట్రాలకు లబ్ధి చేయడంతో పాటు వేలమందికి ఉపాధి కల్పిస్తుంది' అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

ఖనిజాల తవ్వకం భారతదేశానికి చాలా కీలకమని, అందుకే ఈ రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్రం అన్నిరకాలుగా భాగస్వామ్య పక్షాలకు సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. గనులు తీసుకున్న వారు పనులను వీలైనంత త్వరగా ప్రారంభించాలని, గనుల మంత్రిత్వ శాఖ 24/7 అండగా నిలబడుతుందని తెలిపారు. 'ఐదు టిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారతదేశం ఎదిగే క్రమంలో గనుల రంగంలో సాధించనున్న ప్రగతి అత్యంత కీలకం కానుంది. మోదీ వచ్చాకే రాష్ట్రాలకు వాటా సరిగ్గా అందుతోంది. ఉదాహరణకు ఒక్క ఒడిసాలోనే ఏడాదిలో రూ. 40వేల కోట్ల లబ్ది చేకూరింది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ దిశగా సహకరించాలి. భాగస్వామ్య పక్షాలు సహకరిస్తే, ప్రతి 15 రోజులకో సంస్కరణ తీసుకొస్తాం. అందులో ఎలాంటి సందేహం లేదు' అని వ్యాఖ్యానించారు. అనంతరం 'స్కీమ్ ఫర్ పార్షియల్ రీయింబర్స్‌మెంట్ ఆఫ్ ఎక్స్‌ప్లోరేషన్ ఎక్స్‌పెన్సెస్ ఫర్ హోల్డర్స్ ఆఫ్ ఎక్స్‌ప్లోరేషన్ లైసెన్స్' పుస్తకాన్ని కేంద్రమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రెండు కంపెనీలకు మైనింగ్ ఎక్స్ ప్లోరేషన్ లైసెన్స్‌లను, ఈ రంగంలో మంచి ఫలితాలు సాధిస్తున్న కంపెనీలు ఆర్‌అండ్‌డీ సంస్థలకు ప్రోత్సాహకాలను అందజేశారు.

## విద్యుత్ ఉత్పత్తి యూనిట్లను సిద్ధం చేయండి

అర్పించారు. ప్రస్తుత పరిస్థితులను పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. లోపభూయిష్టమైన సాంకేతికతో రాష్ట్ర ప్రయోజనాలకు వచ్చే నష్టాన్ని వివరించి ఎలాంటి పొరపాట్లు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కిందిస్థాయి ఉద్యోగుల నుంచి సీఈవో వరకు ఒకే కుటుంబంలా సమష్టి కృషి చేసి త్వరితగతిన నాల్గో యూనిట్‌ను సిద్ధం చేసి విద్యుత్ ఉత్పత్తి చేయాలని సూచించారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. నాల్గో యూనిట్ పునరుద్ధరణకు కావాల్సిన రూ.2కోట్ల అంచనా వ్యయాన్ని మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. 2006లో రికార్డు స్థాయిలో 26వేల మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసిన విధంగా ప్రతి ఒక్కరూ విధులు నిర్వహించాలని కోరారు. సమావేశంలో పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలల ఎమ్మెల్యేలు చిక్కుడు వంశీకృష్ణ, కూచుకుల్ల రాజేశ్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, యెన్నం శ్రీనివాసరెడ్డి, తుడి మేఘారెడ్డితోపాటు సంస్థ సీఈ సూర్యనారాయణ, ఎస్‌ఈ ఆదినారాయణ పాల్గొని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.

## నేతన్నలవి సర్కారు హత్యలే

తక్షణమే స్పందించి నేతన్నలను ఆదుకోవాలని కోరారు. రాష్ట్రంలో వరుసగా చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పా ల్పడుతున్నారని, ఆ కుటుంబాలను ఆదుకొని చేనేత రంగానికి ప్రోత్సాహకాలను పునరుద్ధరించాలని సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగలేఖ రాశారు. గత పదేండ్లు చేతినిండా పనులతో కళకళలాడిన చేనేత రంగం.. ఇందిరమ్మ రాజ్యం (సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం) సంక్షోభంలో కూరుకుపోయిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

గత కాంగ్రెస్ ప్రభుత్వాల హ యాంలో వస్త్ర పరిశ్రమ ఎలాంటి దుర్భర పరిస్థితుల్లోకి వెళ్లిందో.. మళ్లీ ఆర్నెల్లుగా అలాంటి పరిస్థితే ఎదురవుతున్నదని వెల్లడించారు. గత ప్రభుత్వం చేపట్టిన నేతన్నల సంక్షేమ కార్యక్రమాలను నిలిపివేయాలన్న కాంగ్రెస్ సర్కారు కక్షపూరిత వైఖరి వల్లే నేడు నేతన్నలు ఉపాధి కోల్పోయారని, పవర్‌లూమ్స్ బంద్ కావడంతో కార్మికులే కాకుండా ఆసాములూ రోడ్డునపడ్డారని తెలిపారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తామనే దుర్నీతి పాలనతోనే ఈ స్థితి దాపురించిందని మండిపడ్డారు. ఆర్థిక ఇబ్బందులు, ఉపాధిలేమితో రాష్ట్రవ్యాప్తంగా ఆత్మహత్యలకు పాల్పడిన 10 మంది చేనేత కార్మికుల వివరాలను కేటీఆర్ లేఖతో జతచేసి సీఎం రేవంత్‌రెడ్డికి పంపారు. సిరిసిల్ల, కరీంనగర్‌తో పాటు టెక్స్‌టైల్‌శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మంలోనూ ఇద్దరు కార్మికులు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత విషాదకరం అని తెలిపారు.

సర్కారు వైఫల్యం వల్లే మరణమృదంగం

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే మగ్గాల కార్మిక క్షేత్రంలో మరణమృదంగం మోగుతున్నదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమ కాలంలోనూ చేనేత కార్మికులను కాపాడుకునేందుకు కేసీఆర్ అనేక కార్యకమాలు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. భూదాన్ పోచంపల్లిలో నేతన్నలు ఆత్మహత్య చేసుకుంటే జోలెపట్టి విరాళాలు సేకరించి ఆదుకున్నామని ఉదహరించారు. కాంగ్రెస్ పాలనలో ఉరిశాలగా మారిన సిరిసిల్లలో కార్మికులను ఆదుకునేందుకు రూ.50 లక్షలతో ట్రస్ట్ ఏర్పాటుచేసి అండగా నిలిచారని వివరించారు. గత అరవై ఏండ్ల నేతన్నల దుఃఖంపై కేసీఆర్‌కు సంపూర్ణ అవగాహన ఉన్న నేపథ్యంలోనే బీఆర్‌ఎస్ ప్రభుత్వం చరిత్రలో ఎన్నడూలేని విధంగా బడ్జెట్‌ను పెంచి చేనేత, జౌళిశాఖ ద్వారా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. సంక్షోభంలో చికిన పరిశ్రమను ఆదుకోవడానికి వస్త్ర పరిశ్రమ పెద్దలను పిలిచి రోజంతా అధికారులతో కలిసి నాటి సీఎం కేసీఆర్ సమీక్ష నిర్వహించి నేతన్నల వేతనాలు, కూలీలను రెట్టింపు చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. బతుకమ్మ చీరల పంపిణీ, రంజాన్, క్రిస్మస్ కానుకల ప్రారంభం వెనుక మానవీయ కోణాన్ని అర్థం చేసుకోవాలని గుర్తుచేశారు. తమ ప్రభుత్వంలో ఉరిశాలగా ఉన్న సిరిసిల్ల కాంతులతో వెలుగులీనిందన్నారు.

ఇప్పుడు తిరిగి సంక్షోభంలోకి..

సంక్షోభం నుంచి గట్టెకిందనుకున్న చేనేత రంగం కాంగ్రెస్ సర్కారు చర్యల పుణ్యమా అని తిరిగి సంక్షోభంలోకి వెళ్తున్నదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత పరిశ్రమను దెబ్బతీయాలనే ఆలోచనను, కార్మికుల జీవితాలతో చెలగాటమాడే విధానాలను మార్చుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డికి హితవు పలికారు. మరమగ్గాల పరిశ్రమ మరణశయ్యపై ఉన్నదని, తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పవర్‌లూమ్స్, నేత పరికరాలపై 90% సబ్సిడీని ఇస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పేర్కొన్న నేపథ్యంలో తక్షణమే అమలు చేయాలని అన్నారు. చేనేత మిత్ర, థ్రిఫ్ట్, యార్న్ సబ్సిడీ, నేత పింఛన్లు, నేతన్నబీమా వంటి పథకాలను కొనసాగించాలని సూచించారు.

ఆదుకోకపోతే పోరాటమే

ఆత్మహత్య చేసుకున్న నేతన్నల కుటుంబాలకు నేతన్న బీమాతో పాటు రూ.25 లక్షల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కేటీఆర్ డిమాండ్ చేశారు. నేతన్నల విషాదకరమైన పరిస్థితిని రాజకీయ కోణంలో కాకుండా మానవత్వంతో పరిష్కరించాలని అన్నారు. పరిస్థితి తీవ్రత దృష్ట్యా సీఎం వెంటనే ఈ సమస్యపై దృష్టి సారించాలని తెలిపారు. నేతన్నకు బీఆర్‌ఎస్ సర్కారు అందించిన ప్రోత్సాహకాలను కొనసాగించాలని, లేదంటే సమస్య పరిష్కారం అయ్యేవరకు సర్కారును వెంటాడుతామని హెచ్చరించారు.

## హైకోర్టును ఆశ్రయించిన కేసీఆర్

ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో రైల్ రోకోకు కేసీఆర్ పిలుపునిచ్చారని పోలీసులు నివేదిక అందజేశారు. 2011 అక్టోబర్ 15, 16, 17 తేదీల్లో రైల్ రోకోకు కేసీఆర్ పిలుపునిచ్చారని పోలీసులు వెల్లడించారు. రైలు రోకో కారణంగా రైళ్ల రాకపోకలకు, రైల్వే ఉద్యోగులకు అంతరాయం ఏర్పడిందని పేర్కొన్నారు.

అయితే, తాను ఎలాంటి రైలు రోకోకు పిలుపునివ్వలేదని కేసీఆర్ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఎవరో ఇచ్చిన వాంగ్మూలం మేరకే కేసులు నమోదు చేశారని, రైల్ రోకో ఘటన జరిగిన మూడేళ్లకే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కేసీఆర్ అన్నారు. కేసుకు బలం లేదని కేసీఆర్ పిటిషన్‌లో పేర్కొన్నారు.

## ప్రేమికుల ఆత్మహత్యాయత్నం ప్రియుడు మృతి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ - 23(అక్షరం న్యూస్ )**

కులాలు అడ్డు వస్తుందేమోనన్న భయమో.. పెద్దలు ఒప్పుకోరన్న ఆందోళనో తెలియదు కాని.. ఓ ప్రేమజంట ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన ముస్తాబాద్ మండలం గూడెం గ్రామం లో చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామానికి చెందిన యువతీ అదే గ్రామానికి చెందిన పెంటం చందు(23) ఇద్దరూ ప్రేమించుకున్నారని తెలిపారు. యువకుడు గ్రామం లో యువతీ తండ్రి వద్ద కొద్దీ కాలం డ్రైవర్ గా పనిచేస్తూ ప్రేమలోపడ్డారు. యువతీ కరీంనగర్ లో డిగ్రీ చదువుతుంది ప్రేమ వ్యవహారం కుటుంబ సభ్యుల వరకు వెళ్లింది.. అయితే, ఇద్దరి కులాలు వేరు కావడంతో పెళ్లికి నిరాకరించారు ఇరు కుటుంబాల పెద్దలు. దీంతో, విడిచి ఉండలేక, కలిసి బతకలేక.. ఇద్దరం కలిసి చావాలనే నిర్ణయానికి వచ్చిన జంట కరీంనగర్ వెళ్లి సోమవారం వీరు ఇద్దరు కరీంనగర్ లోని ఉజ్వల పార్క్ వెళ్లి పెళ్లి చేసుకున్నారని, అక్కడే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని పేర్కొన్నారు.అబ్బాయి పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్ లో ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందడం తో గూడెం గ్రామం లో విషాద ఛాయలు అలుముకున్నాయి. యువతి ని ఎల్లారెడ్డి పేట్ లోని ఒక ప్రయివేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతుంది.కొందరు ప్రేమించుకోవడం.. పెద్దలను ఒప్పించి పెళ్లిళ్లు కూడా చేసుకుంటుంటే.. మరికొందరు.. ఇలా ప్రాణాలు తీసుకుంటూ.. కన్నవారి ఆశలు అడియాశలు చేస్తున్నారు. ఎంతో విలువైన జీవితాన్ని.. ఆదిలోనే ముగించేస్తున్నారు.కాగా, పెద్దలు పెళ్లికి అంగీకరించకపోవడం వల్లనే వారు ఆత్మహత్యకు పాల్పడి ఉంటారనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి

# వద్దిరాజు రవిచంద్రకు నామ శుభాకాంక్షలు

**రాజ్యసభ లోపల బయట బాగా పోరాడారు...**
**భవిష్యత్ లో మరింత చైతన్యవంతమైన పాత్ర..**
**మాజీ లోక్ సభా పక్ష నేత, మాజీ ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు ఆకాంక్ష...**

**ఖమ్మం /తల్లాడ జూన్ 24 (అక్షరంన్యూస్)**

రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను బీఆర్ఎస్ పార్లమెంటరీపార్టీ డిప్యూటీ లీడర్ గా పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నియమించడం పట్ల పార్టీ మాజీ లోక్ సభా పక్ష నేత, మాజీ ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసి, ఆయన్ని అభినందించి, శుభా కాంక్షలు తెలియజేశారు. కేసీఆర్ ఆశీస్సులతో ఆయన ఇటీవలే రెండో సారి రాజ్య సభకు ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం విదితమేనని, బీసీ వర్గానికి చెందిన రవిచంద్రను.. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఉపనేతగా నియమించడం అభిన్సందనీయమని అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు వద్దిరాజు రవిచంద్ర రాష్ట్ర విభజన సమస్యలు, రాష్ట్రానికి రావా ల్సిన నిధులు, ప్రాజెక్టులు సాధనకు గతంలో లోక్ సభ నాయకత్వంతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమించి, క్రియా శీలక పాత్ర పోషించారని నామ పేర్కొన్నారు. రాజ్యసభ సభ లోపల, బయట రాష్ట్ర సమస్య లపై విభిన్నమైన రీతిలో పోరా డిన నాయకుడని, అందుకే తాను రెండోసారి కూడా ఆయన్ని రాజ్యసభ కు పంపిం చాలని కేసీఆర్ ను కోరడం జరిగిన సంగతిని గుర్తు చేశారు. భవిష్యత్ లో వద్దిరాజు రవి చంద్ర డిప్యూటీ లీడర్ గా మరిం త చైతన్యవంతమైన పాత్ర పోషిస్తారని నామ నాగేశ్వర రావు ఆకాంక్షించారు.

రామచంద్రయ్య మృతికి నామ సంతాపం..

మణుగూరు ప్రాంతానికి చెందిన డోలు వాయిద్య జానపద కళాకారుడు , పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందడం పట్ల మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వేరొక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేసి, నివాళ్ళు ర్పించారు.జానపద కళల్లో ఆయనకు ఆయనే సాటి అని కొనియాడారు.వన దేవతల చరిత్రను ప్రజలకు వివరించడంలో ఆయన దిట్ట అని పేర్కొన్నారు.



అంతరించిపోతున్న జానపద కళలను ఆయన కాపాడారని అన్నారు. ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు..వారి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని నామ నాగేశ్వరరావు కోరారు.

## ప్రైవేట్ పాఠశాలల పై ఎం ఈ ఓ కు పిర్యాదు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -23(అక్షరం న్యూస్ )**

ప్రైవేట్ పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, స్టేషనరీ విక్రయాలతోపాటు ఇష్టారీతిన ఫీజులు వసూలు చేస్తున్నారని. వాటి పై చర్యలు తీసుకోవాలని ముస్తాబాద్ కాంగ్రెస్ యువ నాయకుడు సారుగు రాకేష్ మండల వనరుల కేంద్రం లో మండల విద్యాధికారి అందుబాటులో లేకపోవడం తో ఏమ్మర్స్ రమాదేవికి వినతి పత్రం అందచేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ విషయం బహిరంగ రహస్యమే అయినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని,. విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదుకు వెనుకాడుతుండడంతో ఇదే అలుసుగా భావిస్తున్న యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల వ్యాపారం చేస్తున్నాయన్నారు . ఏటా విద్యార్థి సంఘాలు ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాల విక్రయం, అధిక ఫీజుల వసూలుపై ఆందోళన చేపడుతున్నా పూర్తిస్థాయిలో సమస్య పరిష్కారం కావడం లేదు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు దృష్టి సారించి ప్రైవేటు పాఠశాలల్లో నిబంధనలు పాటించేలా చూడాలని కోరారు

## వాడ బలిజ సేవా సంఘం నూతన కమిటీ ఎంపిక.




వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు.భద్రా చలంలోని ఎన్జీవో భవనంలో చింతూరు గాంధీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులతో పాటు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రాష్ట్ర అధ్యక్షులుగా దర్ర దామో దర్,ప్రధాన కార్యదర్శిగా బోడంకి చందులను ఎంపిక చేశారు.ఉపాధ్యక్షులుగా గార ఆనంద్, గగ్గూరి రమణయ్య,కోశాధికారి బోట రమ ణయ్య,అధికార ప్రతినిధులు చింతూరి వెంకట రావు,తోట మల్లికార్జున్ రావు,తోట నాగేశ్వర రావు, చింతూరి గాంధీలను ఎంపిక చేశారు. నూతన అధ్యక్షులు దర్ర దామోదర్ మాట్లా డుతూ.. అన్ని రంగాల్లో వెనుకబడిన వాడబలి జల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా నని అన్నారు.బోడంకి మహేష్,అల్లి నాగేశ్వర రావు,బద్ది శీను,కొప్పుల మురళి,తోట ప్రశాంత్, బొల్లె నరేష్,సంకపాప గణపతి,జిల్లెడ వెంకటేష్, గార మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి బస్సు నడుపడంతో బస్సు బోల్తా – మహిళ మృతి, పలువురికి గాయాలు

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 24/ అక్షరం న్యూస్ :**

మద్యం సేవించి నిర్లక్ష్యంగా బస్సు నడుపడంతో బస్సు బోల్తా పడి మహిళ మృతి చెందింది. ఈ సంఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గత ఆదివారం రాత్రి 9 గంటల ప్రాంతంలో మార్నింగ్ స్టార్ ట్రావెల్స్‌కు చెందిన బస్సు నగరంలోని గచ్చిబౌలీలో ఓఆర్ ఆర్ పై బయలుదేరింది. ఈ క్రమంలో బస్సు (పీవై 05ఏ1999) నడుపుతున్న బస్సు డ్రైవర్ గోవింద్‌రెడ్డి వేగంగా నిర్లక్ష్యంగా వాహనం నడుపుతున్న క్రమంలో బస్సు బోల్తా పడింది. ఈ ఘటనలో మమత అనే ప్రయాణికురాలు మృతి చెందింది. మిగిలిన ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం పోలీసులకు తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పో లీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా డ్రైవర్‌కు బ్రీత్ అనలైజర్‌తో పరీక్షించగా మద్యం సేవించినట్లు తేలింది. దీంతో డ్రైవర్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## రాజేంద్రనగర్ సర్కిల్లో ప్రజావాణికి ఐదు ఫిర్యాదులు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 24/ అక్షరం న్యూస్ :**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు పలు ఫిర్యాదులను చేశారు. అందులో భాగంగా మొత్తం ఐదు ఫిర్యాదులు అందాయని డిప్యూటీ కమిషనర్ రవికుమార్ తెలిపారు. మూడు టౌన్‌ప్లానింగ్, రెండు ఇంజనీరింగ్ విభాగానికి సంబందించిన ఫిర్యాదులు వచ్చినట్లు వివరించారు.

## యువత డ్రగ్స్ కు బానిస కావొద్దు

### ఏసీపీ వెంకటరమణ






**కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 24 (అక్షరం న్యూస్)**

యువత డ్రగ్స్ కు బానిసలు కావద్దని కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో గల జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం డ్రగ్స్ పై యువతకు పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం అత్యంత ప్రాణాంతకమని మారుతున్న జీవన పరిస్థితులు ఆర్థిక సమస్యలతో అనేక మంది విద్యార్థులు యువత మత్తు బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు.మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే అనర్ధాలు నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. మాదకద్రవ్యాలను తీసుకోవడంతో అనేక మానసిక శారీరక సమస్యలు ఉత్పన్నమవుతాయని మాదకద్రవ్యాల నివారణకు యువత వాటి బారిన పడకుండా తగు కఠిన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.అనంతరం షీ టీం సీఐ శ్రీలత మాట్లాడుతూ కళాశాలలో ఎవరైనా ఈవిటీజింగ్ పాల్పడితే తమ దృష్టికి తీసుకువస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తెలియని వారికి తమ ఫోటోలను విధ మాధ్యమాలలో పంపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సిఐ స్వామి, డాక్టర్ శివకుమార్, ఎల్ఎండి ఎస్సై చేరాలు, కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వాహనదారులకు ఇబ్బంది కలగకుండా బ్రిడ్జి పై ఉన్న మట్టిని తొలగించిన మాజీ ఎంపీపీ

కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా జూన్ 24 అక్షరం న్యూస్ : మండలంలోని గంగారం కూనారం గ్రామాల మధ్యలో ఉన్న బ్రిడ్జి పై గత కొన్ని సంవత్సరాలుగా బ్రిడ్జిపై మట్టి పేరుకపోవడంతో వర్షాకాలం కావడంతో వాహనదారులకు అష్ట కష్టాలు పడకుండా నిత్యం ఈ బ్రిడ్జి పై నుండి వందలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు బ్రిడ్జిపై ప్రయాణిస్తూ ఉంటారు.వర్షపు నీరు నిలిచి వాహనదారులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుందని కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మానవ దృక్పథంతో తన సొంత ఖర్చులతో ట్రాక్టర్ సహాయంతో బ్రిడ్జిపై ఉన్న మట్టిని తొలగించారు. మట్టిని తొలగించిన సారయ్య గౌడ్ కు వాహనదారులు ఇరు గ్రామాల గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రేకుల రఘు బైరి రవికుమార్ గౌడ్, మేదురు రమేష్, ఓదెలు అశోక్, తదితరులు ఉన్నారు



## రైతులకు 2 లక్షల రుణమాఫీపై కాంగ్రెస్ శ్రేణుల హర్షం..

### కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్



**ఖమ్మం/ వైరా జూన్ 24 (అక్షరంన్యూస్)**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 2 లక్షల రుణమాఫి ప్రకటించడంపై కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగాముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు లకు, ఖమ్మం రైతుల పక్షాన, ప్రజల పక్షాన కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ ధన్యవాదములు తెలియజేస్తూ... ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇచ్చిన మాట కాంగ్రెస్ నిలబెట్టుకుందన్నారు. ప్రభుత్వం. రూ.2 లక్షల వ్యవసాయ రుణాల మాఫీకి మంత్రి వర్గం ఆమోదం హర్షణీయమన్నారు. డిసెంబర్ 12, 2018 నుంచి డిసెంబర్ 9, 2023 లోపు తీసుకున్న 48 లక్షల మంది రూ.31 వేల కోట్ల రుణమాఫీకి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వారన్నారు. ఆగస్టు 15 రుణమాఫీ పూర్తిచేసేందుకు కసరత్తు చేస్తుందని మే 6, 2022 నాటి వరంగల్ రైతు డిక్లరేషన్లో రుణమాఫీ హామీ ఇచ్చిన, నిలబెట్టుకున్నటువంటి గొప్ప వ్యక్తి రేవంత్ రెడ్డి అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం ఎంతో సంతోషదాయకమని వారన్నారు.

రైతు సంక్షేమం కోరుకునే పార్టీ అని, రైతు బాగు కోరుకునే పార్టీ కాంగ్రెస్ అన్నారు. రానున్న రోజుల్లో కూడా కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆయన కోరారు.

## డంపింగ్ యార్డు ను తలపిస్తున్న పంట కాలువలు..

### మున్సిపాలిటీ అధికారులు స్పందించాలి..


### తెలంగాణ రైతు సంఘం



**ఖమ్మం/వైరా జూన్ 24 (అక్షరంన్యూస్)**

వైరా రిజర్వాయర్ ఆయకట్టు కు సాగునీరు అందించే పంట కాలువలు డంపింగ్ యార్డు ను తలపిస్తున్నాయి అని మున్సిపాలిటీ అధికారులు పంట కాలువల్లో డంపింగ్ యార్డు గా మార్చ కుండా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ రైతు సంఘం బృందం వైరా కుడి కాలువ పై ఇందిరమ్మ కాలనీ వద్ద చేత్త తో నిండిన కాలువలు పరిశీలించింది.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘంజిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూగత రెండు సంవత్సరాలుగా మునిసిపాలిటీ అధికారులు, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదులు చేసిన పంట కాలువల్లో చేత్త, పనికి రాని వస్తువులు మందు సీసాలు వేయకుండా నిరోధించడం లేదని పంట కాలువలు విష పదార్థాలతో నిండి ఉంటుంది అని అన్నారు. దుర్వాసన వస్తుంది అని పశువులు కూడా నీరు త్రాగడం వల్ల వ్యాధులు బారిన పడే అవకాశం ఉందని మున్సిపాలిటీ అధికారులు తక్షణమే స్పందించి పంట కాలువల్లో డంపింగ్ యార్డ్ పూర్తిగా ఎత్తివేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం పట్టణ నాయకులు పైడిపల్లి సాంబశివరావు, గొల్లపూడి ప్రకాశరావు,హరి వెంకటేశ్వరరావు బెజవాడ వీరభద్రం, సామినేని గోవిందరావు, వడ్లమూడి మధు , రాజశేఖరరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలపై మున్సిపల్ లో ఫిర్యాదు చేయాలి



**పెద్దపల్లి టౌన్ జూన్ 24 అక్షరం న్యూస్**

వర్షాకాల దృష్ట్యా పెద్దపల్లి పట్టణ మున్సిపల్ వార్డులోని ప్రజలకు మున్సిపల్ కమిషనర్ సమస్యలపై ఫిర్యాదు చేయడం కొరకు టోల్ ఫ్రీ నెంబర్ తెలియజేశారు పెద్దపల్లి పట్టణ ప్రజలకు ప్రస్తుత వర్షాకాల దృష్ట్యా వివిధ వార్డులలో లోతట్టు ప్రాంతాలలో డ్రైనేజీలలో వర్షపు నీరు నిల్వ విషయంలో గాని మరే ఇతర సమస్యలు స్థానిటేజేషన్ ఎలక్ట్రికల్ విషయం సమస్య ఉన్నట్లయితే ఫిర్యాదు చేయుటకు మున్సిపల్ కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ 6303127484 కు ఫోన్ చేసి సమస్యలు తెలియజేసి పరిష్కరించుకోవాలని కోరారు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

## గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యం

**నాగర్ కర్నూల్ జిల్లా/ తెల్కపల్లి/ జూన్ 24(అక్షరం న్యూస్)**
నాగర్ కర్నూల్ జిల్లా తెల్కపల్లి మండల పరిధిలోని దాసు పల్లి కి వెళ్ళే దారిలో, హై టెన్షన్ పవర్ లైన్ పక్కన, వాగు దగ్గర నెమలి చెట్టుకు ఒక గుర్తు తెలియని వ్యక్తి మృత దేహాన్ని సోమవారం గుర్తించినట్లు స్థానిక ఎస్సై నరేష్ తెలిపారు.మృతుని వయస్సు అందాజ 35-40 సంవత్సరాలు ఉంటుందని మృతుడు ఉరివేసుకొని చనిపోయినాడు. శవం కుళ్ళిపోయినది. మృతుడు తెల్లని చొక్కా నలుపు రంగు లుంగీ, చేతికి వాచ్ ధరించి ఉన్నాడు. ఎవరైనా గుర్తు పడితే ఈ క్రింది నెంబరు కు సంప్రదించగలరు. తెలకపల్లి ఎస్ఐ 8712657715 గాని 8712657711 సీఐ నాగర్ కర్నూల్ కు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు.

## సిఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం








**ఖమ్మం/ వైరా జూన్ 24 (అక్షరంన్యూస్)**
ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ప్రకటించడం పట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పువ్వాల దుర్గాప్రసాద్ సీఎం డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రకటించిన రెండు లక్షల రూపాయల రుణమాఫీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదల కోసం ఐదు గ్యారెంటీ పథకాలను అమలు చేసిందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు తీవ్ర ఇబ్బందులు గురయ్యారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ శీలం వెంకటనర్సిరెడ్డి, కట్ల రంగారావు,
దాసరి దానియేలు, దొడ్డ పుల్లయ్య,రాంపూడి రోషయ్య,సూతకాని జైపాల్, పొట్టపల్లి శ్రీను,పాలేటి నరసింహారావు, పొదిలి హరినాథ్, మచ్చా బుజ్జి,మట్టారి కృష్ణారావు, పమ్మి అశోక్,బొళ్ళ గంగారావు,పణితి శ్రీను,గూగులొతు రాము,పుల్లం రాజు, గుత్తా రామారావు,మంచాల జయరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద సారు ( ప్రధానోపాధ్యాయులు) మాకు వద్దు

### గ్రామస్థుల అందోళన

జనగామ జిల్లా/ రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) జూన్ 24: పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాకొద్దని గ్రామస్థులు ముక్తకంఠంతో అందోళనకు దిగిన సంఘటన మండలంలోని కోమల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం చోటు చేసుకుంది. ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీలలో జనగామ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న కొల నర్సింహులు ఈ నెల 13 వ తేదిన కోమల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా బదిలీపై వచ్చి విధులలో చేరాడు. ఇంకొక రెండు సంవత్సరాలయితే పదవీ విరమణ పొందాల్సిన నర్సింహులు మానసిక రుగ్మతలతో బాధపడుతున్నట్లు తెలిసింది. పాఠశాల బదిలీపై వచ్చినప్పటి నుండి నర్సింహులు ఉపాధ్యాయులు, విద్యార్థుల పట్ల ప్రవర్తిస్తున్న తీరు ఇబ్బందికరంగా ఉందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సిం హులును ఈ పాఠశాల నుండి వెంటనే బదిలీ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు, కార్యక్రమంలో బండి యాదగిరి, నర్సింహా రెడ్డి, చంద్రయ్య, అశోక్, మధుసూదన్, మేకల మురళి, తాటికొండ వెంకటేష్ యాదవ్, బంద క మారస్వామి, అజయ్, రాజేందర్, వెంకటస్వామి సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి ఆకస్మిక తనిఖీ..


**పాఠశాల రికార్డులు రిజిస్టర్ లను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేసిన.. అధికారి**





**ఖమ్మం/ వైరా జూన్ 24 (అక్షరంన్యూస్)**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలఏన్కూర్ ను జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ కె. రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి పరిస్థితిని తెలుసుకొని (ఎస్ ఎస్ సి) లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ప్రణాళికలు తయారు చేసుకొని చదువుకోవాలని తెలిపారు. విద్యార్థులు అందరూ ప్రతిరోజు పాఠశాలకు హాజరు కావాలని, ఇంకా పాఠశాలకు రాని విద్యార్థులు కూడా వెంటనే పాఠశాలలకు వచ్చే విధంగా చూడాలని కోరారు. ఈ నెల చివరిలో బేస్ లైన్ టెస్ట్ నిర్వహించి వారి స్థాయి అనుగుణంగా బోధన నిర్వహించాలని చెప్పారు. తర్వాత ఉచిత నోటు పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సైదయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## ఇంటర్ బెటర్ మెంట్ లో ఆర్జేసి కిజిల్లా టాప్ మార్కులు



**ఖమ్మం/ తల్లాడ జూన్ 24 (అక్షరంన్యూస్)**
ఇంటర్మీడియట్ బోర్డు సోమవారంవిడుదలచేసిన ఇంటర్ మొదటి సంవత్సరం బెటర్ మెంట్ ఫలితాల్లో ఖమ్మం అర్జేసి జూనియర్ కళాశాల విద్యార్థి పి.కార్తీక్ సత్తా చాటి సి ఈ సి విభాగం లో 472/500 మార్కులతో జిల్లా టాప్ మార్కులు సాధించినట్లుకళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.ఈ మేరకు ఉత్త మ ఫలితాలుసాధించి న విద్యార్థి నీ ఆయన అభినందించారు.అనంతరం కృష్ణ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు గతంలో కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు.తమ కళాశాల లో విద్యతో పాటు విద్యార్థికి ఆసక్తి గల రంగాల్లో శిక్షణ ఇస్తూ వారి అభివృద్ధి కి పాటు పడుతున్నట్లు తెలిపారు.
విద్యార్థులు వుత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్లో కూడా తమ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించే లా యాజమాన్యం కార్యా చరణ రూపొందించిందని వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీపతి, ఇంచార్జి టి. ఉపేందర్ లతో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు....

## ఖానాపురం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ ..



**ఖమ్మం/ తల్లాడ జూన్ 24 (అక్షరంన్యూస్)**
కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ ఖానాపురం ఆరవ డివిజన్ కొలిపాక ఫంక్షన్ హాల్ లో యశోద హాస్పిటల్ మలక్పేట, శరత్ మాక్స విజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఖమ్మం ,యాపిల్ దంత వైద్యశాల , మరియు యల్లంపల్లి హనుమంతరావు సహకారంతో హార్టు ,బిపి, షుగర్,కంటి దంత పరీక్షలు ఉచితంగా నిర్వహించారు .ఈ కార్యక్రమాన్ని డాక్టర్
తుమ్మల యుగంధర్, మేయర్ పూనకల్లు నీరజ , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువాల దుర్గాప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కమర్తపు మురళి, రావూరి సైదుబాబు,
మందడపు మనోహర్, ఆరో డివిజన్ అధ్యక్షుడు యడవల్లి వీరయ్య గౌడ్ తాళ్లూరి రాము ,
చంద్ర శశి కుమార్ ,గౌని రమేష్ ,తాళ్లూరి వెంకటేశ్వరరావు ఆలూరు మొగులయ్య ,నల్లమల శ్రీనివాసరావు ,కన్నీటి నారాయణ చల్లగుండ్ల వెంకటేశ్వర్లు , వట్టికూటి సైదులు, తమ్మినేని వెంకటేశ్వరరావు, ఏలూరి శ్రీనివాసరావు బిక్కసాని సరూప , కమలమ్మ , భిక్కసాని లక్ష్మి,సులోచన తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ అంతరాయానికి సహకరించగలరు

### అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీను నాయక్

**నల్గొండ /అడవిదేవులపల్లి/ జూన్ 25/ అక్షరం టౌన్ న్యూస్ :**
మంగళవారం తేదీ:25/06/2024 నాడు ఉదయం 09:00 గంటల నుండి 12:00 గంటల వరకు 33/11కేవీ అడవిదేవులపల్లి మరియు కొత్త నందికొండ సబ్ స్టేషన్ లో మరమ్మతులు పని ఉండడం వలన అడవిదేవులపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామలైన అడవిదేవలపల్లి, ముది మాణిక్యం, ఉల్సా పాలెం, గొనియా తండా, చాంప్ల వస్త్రం తండా, జీలకర్ర కుంట తండా హోము తండా, వీర్లపాలెం మరియు కొత్తనందికొండ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలైన కొత్త నందికొండ, బాలంపల్లి, మొలక చర్ల, చిట్యాల, బంగారికుంట తండామొదలైన గ్రామాలకు విద్యుత్ సరఫరానిలిపివేయబడును కాబట్టి అంతరాయమునకు పై గ్రామాల పరిధిలోని ఉన్న విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు మరియు రైతులు విద్యుత్ సిబ్బందికి మరియు అధికారులకు సహకరించాలని అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీను నాయక్ తెలిపారు

## ప్రజావాణి దరఖాస్తుదారులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత భోజన సౌకర్యం ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఉచిత భోజన కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ -24 అక్షరం న్యూస్**
ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు సమర్పించేందుకు వచ్చే దరఖాస్తుదారులకు ప్రతి సోమవారం మధ్యాహ్నం ఉచితంగా భోజన సౌకర్యం కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ ఉచిత భోజన సౌకర్యాన్ని అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి తమ సమస్యలు తెలుపుకు నేందుకు వచ్చే దరఖాస్తుదారులకు ఉచిత భోజన సౌకర్యం కల్పించడం కోసం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మొబైల్ వాహనం ద్వారా భోజన సౌకర్యం ఏర్పాటు చేసినట్లు, దీనిని దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.
అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ కు సమస్యలు తెలుపుకునేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రజలు వస్తున్న నేపథ్యంలో వారికి ఆహారం అందించాలని కలెక్టర్ సూచనల మేరకు జిల్లా యంత్రాంగం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మొబైల్ భోజన సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు మొబైల్ భోజన సౌకర్యం ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన లయన్స్ క్లబ్ ప్రతినిధులకు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే దరఖాస్తుదారులకు అన్నం, రెండు కూరలు, సాంబార్ తో నాణ్యమైన భోజనం అంద జేయడం జరుగుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలనీ అదనపు కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎరబాటి వెంకటేశ్వర్ రావు, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ లయన్ కావేటి రాజగోపాల్, లయన్ సాదుల వెంకటేశ్వర్లు, లయన్ బండ బాబురావు, లయన్ బాల్కిషన్ జకోటియా, వేల్పుల రమేష్, మీసాల సత్యనారాయణ, రాంరెడ్డి, పయ్యావుల కొమురయ్య, రాంకిషన్, తూము రవీందర్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు

### సుప్రీంను ఆశ్రయించే యోచనలో బిఆర్ఎస్

హైదరాబాద్,జూన్ 24 : ప్రజల తీర్పుకు వ్యతిరేకంగా తమ పార్టీ వీడి కాంగ్రెస్‌లో చేరుతున్న ఎమ్మెల్యేల అనర్హత విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఎమ్మెల్యేలు నిబంధనలు విరుద్ధంగా పార్టీ మారడంపై న్యాయ నిపుణులతో చర్చిస్తున్నారు. ఈ క్రమంలో సుప్రీంలో సవాల్ చేయాలని బిఆర్ఎస్ నిర్ణయించింది. పార్టీ ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాసరెడ్డి, సంజయ్ కుమార్ తదితరులు పార్టీని వీడారు. ఈ క్రమంలో వీరిపై అనర్హత వేటు వేయించేందుకు సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు న్యాయ నిపుణులతో చర్చించింది. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పు ప్రకారం మూడు నెలల్లో అనర్హత పిటిషన్ పైన స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గులాబీ పార్టీ చెబుతోంది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులోని పేరా నెంబర్ 30, 33 ప్రకారం హైకోర్టు వెంటనే నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని అంటోంది. ఈనెల 27న హైకోర్టులో దానం నాగేందర్ అనర్హత అంశంపై విచారణ జరిగింది. ప్రస్తుతం దానం నాగేందర్‌తో పాటు పార్టీ మారిన ఎమ్మెల్యేల పైన ఒకేసారి సుప్రీంకోర్టుకు బీఆర్ఎస్ వెళ్లనుంది.

## అలకబూనిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**పార్టీలో ఎమ్మెల్యే సంజయ్ చేరికపై కినుక**
**కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తాడన్న ప్రచారం**
**తొందరపాటు నిర్ణయిం వద్దని ఆది శ్రీనివాస్ బుజ్జగింపు**
**బిజెపిలో చేరుతాడంటూ ప్రచారం**

జగిత్యాల,జూన్24: జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కాంగ్రెస్‌లో చేరిక ఆ పార్టీలో చిచ్చురేపింది. ఎమ్మెల్సీ పదవికి కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి రాజీనామా చేసే యోచనలో ఉన్నారు. ఈ విషయంపై తన అనుచరులు, పార్టీ శ్రేణులతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. తనకు తెలియచేయకుండా సంజయ్‌ను పార్టీలో చేర్చుకోవడంపై మండిపడ్డారు. భారాసకు చెందిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. తనకు సమాచారం లేకుండా ఆయన్ను పార్టీలో చేర్చుకోవడంపై జీవన్‌రెడ్డి తీవ్ర మనస్తాపం చెందారు. ఈ క్రమంలో ఆయన తన అనుచరులతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించినట్లు సమాచారం. జగిత్యాల నియోజకవర్గంలో 2014 నుంచి మూడు పర్యాయాలు సంజయ్, జీవన్‌రెడ్డి ప్రత్యర్థులుగా కొనసాగుతున్నారు. 2023 ఎన్నికల్లోనూ వీరిద్దరే పోటీపడ్డారు. ఈ నేపథ్యంలో తనకు తెలియకుండా సంజయ్‌ను కాంగ్రెస్‌లో చేర్చుకోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఆయన్ను బుజ్జగించేందుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ నేతలు జీవన్‌రెడ్డి ఇంటికి వెళ్లారు. ఎలాంటి తొందరపాటు నిర్ణయం తీసుకోవద్దని వారు కోరినట్లు సమాచారం. 40 ఏళ్లు గౌరవప్రదంగా రాజకీయాలు చేశానని.. పార్టీకి రాజీనామా చేసి వ్యవసాయం చేసుకుంటానని సన్నిహితుల వద్ద జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించినట్లు తెలిసింది. పార్టీ అధినాయకత్వంపై అలకబూనినట్లు సమాచారం. ఈ క్రమంలో తన అనుచరుల ఫోన్ ఎత్తకుండా ఆయన అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అయితే జీవన్ రెడ్డిని కరీంనగర్, మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీలు బండి సంజయ్, ఈటల రాజేందర్ కలుస్తారని వార్తలు షికారు చేస్తున్నాయి. జీవన్ రెడ్డిని భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానించే అవకాశం ఉందని జోరుగా చర్చలు కొనసాగుతున్నాయి. ఈ వార్తలపై జీవన్ రెడ్డి ఇప్పటి వరకు స్పందించలేదు. సంజయ్ చేరికపై పార్టీ అధిష్ఠానం కనీసం తనకు సమాచారం ఇవ్వకపోవడంతో జీవన్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కాగా, సంజయ్ చేరికపై కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహంగా ఉన్నారు. దీంతో సోమవారం ఉదయం నుంచే జీవన్‌రెడ్డి ఇంటికి పార్టీ నాయకులు భారీ సంఖ్యలో చేరుకుంటున్నారు. అయితే ఈ విషయమై పార్టీ అధిష్ఠానం ఆయనతో మాట్లాడుతున్నట్లు సమాచారం. పార్టీ ఫిరాయింపులపై జీవన్‌రెడ్డి వ్యాఖ్యలు చేసిన మరుసటి రోజే తన నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేని కాంగ్రెస్‌లో
చేర్చుకున్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో 65 మంది ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ ప్రభుత్వం సుస్థిరంగా ఉన్నదని, ఇతర పార్టీల నాయకులను చేర్చుకోవాల్సిన అవసరం ఉందని తాను భావించడం లేదని తెలిపారు. ఇలాంటి వాటిని తాను వ్యక్తిగతంగా ప్రోత్సహించనని స్పష్టంచేశారు. అయితే ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దీంతో జగిత్యాల రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. 2014లో జీవన్‌రెడ్డి చేతిలో ఓడిపోయిన సంజయ్.. ఆ తర్వాత జరిగిన 2018, 2023 ఎన్నికల్లో ఆయనపై విజయం సాధించారు.

## దమ్మపేట మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ జూన్ 24/ అక్షరా న్యూస్:-

మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యాలయాన్ని జిల్లా నాయకులు అమర్లపూడి రాము, పార్టీ మహిళా నాయకురాలు తోడెం దుర్గ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం నిర్వహించారు. అనంతరం నాయకులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అవిలంబించే దుశ్చర్యకు పార్టీ ప్రజాపక్షాన ఉంటుందని, గతంలో నిరుపేద గిరిజనుల పోడు భూముల విషయములో పోరాటం చేసి విజయం సాధించామని, పార్టీ సిద్ధాంతాలు నమ్మి ఈరోజు ఈరోజు 25 కుటుంబాలు పార్టీలో చేరారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. దమ్మపేట మండల పరిధిలో పార్టీ ఇంత బలోపేతానికి తోడ్పడిన మండల నాయకులు పండూరి వీరబాబుకు నాయకత్వం శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కోసం ముత్యాలరావు రోక్కాల అనిల్, ఏలూరి రమేష్, గంగాధర రాఘవులు, బండి ఆదినారాయణ , సేలం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సమస్యకు పరిష్కారం చూపేవరకు విశ్రమించను

- సేవల ఫలితంగానే సిపిఐకి ప్రజాదరణ
- కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- కూనంనేని సమక్షంలో 150 కుటుంబాలు సిపిఐలో చేరిక



భద్రాద్రి జిల్లా/ లక్ష్మీదేవిపల్లి /జూన్.24/. అక్షరం న్యూస్ : ప్రజా క్షేత్రంలో ఉంటూ అన్నివర్గాల ప్రజలకు అందిస్తున్న సేవల ఫలితంగానే సీపీకి రోజురోజుకు జనాదరణ పెరుగుతోందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని చాతకొండ గ్రామపంచాయతి చాటివారిగూడెం గ్రామంలో జరిగిన ఆత్మీయ సమ్మేళన సభ జాగిరింది. సభ సందర్భంగా ఉమ్మడి చాతకొండ గ్రామపంచాయతీకి చెందిన వంద కుటుంబాలు వర్స లక్ష్మయ్య, వర్స రమణ, వేర్పుల సరితా, కాల్వ క్రాంతి, జ్ఞానముత్యం నేతృత్వంలో కూనంనేని సమక్షంలో 150 కుటుంబాలు సీపీఐ లో చేరారు . వీరికి ఎమ్మెల్యే కూనంనేని పార్టీ కందివాకప్పి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడాతూ గడిచిన ఆరునెలల్లో నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేశానని అన్నారు. ప్రజల మౌలిక అవసరాలైన తాగునీరు, వైద్యం, రహదారుల సౌకర్యం వంటివి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రతుత్వంపై వత్తిడి తెస్తున్నాన్నారు. ఉమ్మడి సీతారాంపురం

లక్ష్మీదేవిపల్లి మండలం ఉమ్మడి సీతారాంపురం గ్రామపంచాయతీకి చెందిన 50 కుటుంబాలు సోమవారం కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరారు. సిపిఐ జిల్లా కార్యాలయం, శేషగిరిభవన్ నందు జరిగిన కార్యక్రమంలో వీరికి పార్టీ కండువాకప్పి పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని కూనంనేని అందించారు. అనంతరం జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ పార్టీలో చేరుతున్నవారు సిపిఐ, అనుబంధ ప్రజాసంఘాల బాధ్యతలు తీసుకొని ప్రజా సమస్యల పరిష్కరంకోసం కృషి చేయాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అవసరమైతే పోరాటాలు నిర్వహించాలని సూచించారు. కార్యకర్తలు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బోడా రాములు,బానోత్ మోహన్, బానోత్ భద్రు, నూనావత్ రాంచందర్, ముత్తయ్య, మాలోత్ నర్సింహా, భూక్యా శ్రీను నేతృత్యంలో చేరికలు జరిగాయి. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు మామిడాల ధనలక్ష్మి నాయకులు లగడపాటి రమేష్, నిమ్మగడ్డ వేంకటేశ్వర్లు, ఈ రామారావు, గోపాల్ రావు, గాబ్రియేలు, నూనావత్ గోవిందు, జర్పుల ఉపేందర్, సపావట్ రవి తదితరులు పాల్గొన్నారు.

## దయార్ద్ర హృదయుడు - సరస్వతి పుత్రుడు

చొప్పదండి /కరీంనగర్, జూన్ 25 (అక్షరం న్యూస్ )

8 నెలల క్రితం గోపాలరావు పేటకు చెందిన దాసరి మల్లేశం ట్రాక్టర్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా లేవలేని స్థితిలో మంచానికే పరిమితమయ్యాడు. వైద్య ఖర్చులు తడిసి మోపెడైనందున రుద్రారంలో చదువుతున్న తన ముగ్గురు కూతుళ్ల చదువు ఖర్చులు భారమై స్కూల్ ఫీజులు చెల్లించలేని పరిస్థితిలో గ్రామానికి చెందిన ముదుగంటి మధు ముందుకొచ్చి మల్లేశం కూతురైన దాసరి బౌష్ణవి ఒక సంవత్సరం స్కూలు ఫీజు మొత్తం చెల్లించి తన మానవత్వాన్ని చాటాడు.గతంలో కూడా ఎంతో మంది విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాదానం తో పాటు పుస్తకాలు, యూనిఫామ్స్ పెన్నులు, నోట్ బుక్స్, ఎగ్జామ్ పాడ్స్ తదితర రూపాల్లో సాయం చేసి తన దయార్ద్ర హృదయాన్ని చాటిన విద్యాప్రదాత. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు ముదిగంటి మధు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యుత్ టవర్ ల పిల్లర్లు నిర్మించటంలో వివక్షత

- సెంట్రల్ లైంటింగ్ నిర్మాణం లో భాగం గా ఏర్పాటు చేసిన విద్యుత్ టవర్ పిల్లర్స్
- కొన్ని ప్రదేశాల్లో టవర్ పిల్లర్ లని వదిలేసిన విద్యుత్ పిల్లర్ కాంట్రాక్టర్
- ఇదెక్కడి చోద్యం అంటున్న పట్టణ ప్రజలు
- అక్కడక్కడా ముందుకూ వెనుకకు నిర్మించిన విద్యుత్ టవర్ పిల్లర్ లు !
- కొన్ని ప్రదేశాల్లో గల్లీ రోడ్ లకు వెళ్లే మూలల మీదనే విద్యుత్ టవర్ పిల్లర్స్ నిర్మాణం



చొప్పదండి/ కరీంనగర్, జూన్ 24 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లో ఎంతో ప్రతిష్టాత్మకంగా 33 కోట్లతో నిర్మిస్తున్న సెంట్రల్ లైటింగ్ నిర్మాణం లో భాగంగా రోడ్డు కు చివరన డ్రైనేజీ ముందర విద్యుత్ టవర్ పిల్లర్స్ నిర్మించారు. అయితే ఈ యొక్క విద్యుత్ టవర్ పిల్లర్స్ నిర్మాణం లో అక్కడక్కడా వివక్షత చూపారని ప్రజలు అంటున్నారు. ఒక విద్యుత్ టవర్ పిల్లర్ కి ఇంకో విద్యుత్ టవర్ పిల్లర్ కి నిర్దిష్టమైన దూరం నిర్ణయించారు. అయితే కొన్ని ప్రదేశాల్లో ఈయొక్క విద్యుత్ పిల్లర్స్ కొంచెం ముందుకు, కొంచెం వెనుకకు నిర్మించారని కొందరు ఇంటి యజమానులె చెపుతున్నారు.ఒక దగ్గర అయితే ఒక విద్యుత్ టవర్ పిల్లర్ తర్వాత ఇంకో పిల్లర్ ఏర్పాటు చేయకుండానే డైరెక్ట్ మూడవ పిల్లర్ వేసే ప్రదేశం లో రెండవ పిల్లర్ ని ఏర్పాటు చేశారు. ప్రధాన రహదారి నుండి గల్లీ లకు, వీదులకు వెళ్లే మూలల మీదనే ఈయొక్క పిల్లర్ లను ఏర్పాటు చేసినారు. దీనివలన ప్రధాన రహదారి నుంచి గల్లీలకు వెళ్లే మూల ప్రదేశం కాబట్టి వాహన దారులు ఈయొక్క విద్యుత్ టవర్ లకి ఢీకొనే ప్రమాదం కూడా వుంది. అక్కడక్కడా అయితే కేవలం ఒక్క రూము వెడల్పు గల భవనం ల ముందు భవనం ల వద్ద ఈయొక్క పిల్లర్ ఏర్పాటు చేయటంతో వారి పరిస్థితి విచిత్రం గా తయారు అయింది. ఎక్కడయితే విద్యుత్ టవర్ పిల్లర్ ఏర్పాటు చేయకుండా వదిలి వేశారో అక్కడ విద్యుత్ టవర్ పిల్లర్ ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు సంబంధిత విద్యుత్ టవర్ కాంట్రాక్టర్ ని, సెంట్రల్ లైటింగ్ కాంట్రాక్టర్ ని, మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. అలాగే ఈయొక్క విద్యుత్ టవర్ లని తొందరగా పూర్తి చేయాలని కూడా కోరుతున్నారు.

## ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి



భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ జూన్.24/ అక్షరం న్యూస్‌బీ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ హాలులో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని పరిష్కారాన్ని చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, మధు, దామోదర్ రావు, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బీద పిల్లలకు స్కూల్ ఫీజు తో పాటు బుక్స్ అందచేత



చొప్పదండి /కరీంనగర్, జూన్ 25 (అక్షరం న్యూస్ )

సోమవారం రోజున కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం లోని రామడుగు మండలం గోపాలరావుపేట్ గ్రామానికి చెందిన దాసరి మల్లేశం ఇటీవల ట్రాక్టర్ పై నుండి అదుపుతప్పి క్రిందపడి తీవ్ర గాయాల పాలై చాలా వరకు డబ్బులు చికిత్స కొరకై ఖర్చయినాయి. ఇతను అత్త వారి ఇంటి వద్ద దత్తజ్ పేట గ్రామంలో నివసిస్తున్నారు.ఇతనికి ముగ్గురు కుమార్తెలు చాలా బీద కుటుంబం వీరి కూతుర్లు రుద్రారం గ్రామంలోని గీతాంజలి స్కూల్లో చదువుకుంటున్నారు.వీరిలో ఒకటవ తరగతి చదువుతున్న చిన్నారి త్రీన ఈ సంవత్సరం ఫీజు గోపాల్ రావు పేట్ గ్రామ నివాసుడు ముదుగంటి మధు స్కూల్ కరస్పాండెంట్ రాజశేఖర్ కట్టారు. బుక్స్ కొనుక్కోలేని స్థితిలో ఉన్న ఈ చిన్నారులకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వచ్ఛంద సేవా సంస్థ గోపాల్ రావు పేట వారి ఆధ్వర్యంలో సోమవారం రోజున బుక్స్ పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో గీతాంజలి స్కూల్ కరస్పాండెంట్ రాజశేఖర్, స్కూలు ఫీజు కట్టిన ముదిగంటి మధు , సేవా సంస్థ అధ్యక్షుడు దాసరి కనకయ్య, జనరల్ సెక్రెటరీ దాసరి రవి శాస్త్రి, గౌరవ అధ్యక్షులు ఒద్దుల హనుమంత రెడ్డి, సభ్యులు దాసరి మోహిత్, ప్రశాంత్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్ జితేష్ వి పాటిల్



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ జూన్.24/ అక్షరం న్యూస్‌బీ కొత్తగూడెం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం పక్కన ఉన్న ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వీవీ ప్యాడ్స్ లో స్లిప్పుల తొలగింపు, అడ్రస్ టాక్స్, థర్మల్ పేపర్స్ రిమూవల్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వీవీ ఫ్యాడ్స్ నిల్వ ఉంచిన గోడౌన్ వద్ద నిరంతరం పటిష్ట భద్రత కొనసాగించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గోడౌన్ పక్కన ఉన్న పాత బిల్డింగ్ ను పూర్తిగా తొలగించి ఆ ప్రదేశంలో ఎన్నికల ప్రక్రియ సమయంలో కావాల్సిన షెడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈవీఎంలు, వీవీ ఫ్యాట్ లు పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో కలెక్టర్ సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు దారా ప్రసాద్, రంగా ప్రసాద్, కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య, బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రా కామేష్, ఆమ్ ఆద్మీ, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలను వరద ముంపు నుంచి రక్షించేందుకు అందుబాటులోకి డ్రోన్లు



అగ్రికల్చర్ డ్రోన్ల పనితీరును పరిశీలించిన కలెక్టర్ : జితేష్ వి పాటిల్

భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ జూన్.24/అక్షరం న్యూస్‌బీ గోదావరి వరదల నుంచి ప్రజలను రక్షించేందుకు ఈసారి సరికొత్తగా వినియోగించనున్న అగ్రికల్చర్ డ్రోన్ల పనితీరును జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం ఐడిఓసి ప్రాంగణంలో పరిశీలించారు. ఖమ్మం నుంచి ప్రత్యేకంగా తెప్పించిన డ్రోన్ పనితీరుపై డెమో విధానాన్ని, అదేవిధంగా పలువురు గజ ఈతగాళ్లు వరదల సమయంలో చేపట్టనున్న రక్షణ చర్యలను సైతం కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో జిల్లాలో వరదలు తాకిడి అధికంగా ఉంటుందని, ఇందుకోసం ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ఈసారి సరికొత్తగా అగ్రికల్చర్ డ్రోన్లను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ప్రజలను వరద ముంపు నుంచి రక్షించేందుకు ఈ డ్రోన్లు ఎంతగానో ఉపయోగపడనున్నాయని, వరదల్లో కోట్టుకపోతున్న వ్యక్తులను రక్షించేందుకు అగ్రికల్చర్ డ్రోన్లను ఉపయోగిస్తామని, అదేవిధంగా వరదల్లో చిక్కుకుపోయిన వ్యక్తులకు మంచినీటితో పాటు ఆహార పదార్థాలను వీటి ద్వారా అందిస్తామని తెలిపారు. ఈ డ్రోన్ 90 మీటర్ల ఎత్తు,250 మీటర్లు దూరం వరకు ఎగిరే అవకాశం ఉందని ,దీని ద్వారా వాగులు,లో లెవెల్ వంతెనల వద్ద చిక్కుకుపోయిన వ్యక్తులకు తాళ్లను పంపి వారిని రక్షించవచ్చు అని చెప్పారు. అగ్రికల్చర్ డ్రోన్లను వినియోగించే విధానంపై సిబ్బందికి సరైన అవగాహన కల్పిస్తామని , వరదల సమయంలో ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తినష్టం



జరగకుండా చూడాలన్నదే ప్రధాన ధ్యేయమన్నారు. అధికారులు వరదల సమయంలో అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకు సంబంధించిన అన్ని రకాల ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్, ఫిషరీస్ ఏడి వీరన్న, ఏఓ గన్యా,ఫైర్ సిబ్బంది,గజ ఈతగాళ్లు,తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాంగ్రెస్ లో చేరడాన్ని నిరసిస్తూ దిష్టి బొమ్మను దగ్ధం చేసిన గులాబి నేతలు



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/జూన్ 24(అక్షరం న్యూస్)

గంభీరావుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ అధ్యక్షతన బిఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆదివారం రాత్రి బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని ఖండిస్తూ ఆయన దిష్టి బొమ్మను దహనం చేశారు. గుట్టు చప్పుడు కాకుండా గులాబీ పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంలో ఆతర్యమేంటో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుపాలని డిమాండ్ చేశారు.అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కావస్తున్న ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ఇతర పార్టీల ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకోవడంలో ముందుస్థాయిలో ఉందని ఆరోపించారు.ఒక్కరిద్దరూ ఎమ్మెల్యేలు పార్టీ మారినంతనా బీఆర్ఎస్ కు ఒరిగేదిఏమిలేదన్నారు.రానున్నది కేసీఆర్ ప్రభుత్వమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్ మాజీ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కమ్మరి రాజారాం,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు లింగన్నగారి దయాకర్ రావు, పట్టణ అధ్యక్షులు వెంకట్ యాదవ్. బిఆర్ఎస్ మండల కార్యదర్శి గంద్యాడపు రాజు.మాజీ రైతుబంధు అధ్యక్షులు రాజేందర్ మాజీ సర్పంచ్ కేశవరావు నాయకులు సురేందర్ రెడ్డి. చెవుల మల్లేశ్ యాదవ్,ధనరాజ్ ఆనందం బండ రమేష్ ఎగదండి స్వామి.బాబు, మిను,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల రక్షణే పోలీసుల బాధ్యత

**డిస్పీ కె చంద్ర శేఖర్ రెడ్డి**

**ముస్తాబాద్ మండలం లో పలు గ్రామాల్లో మీ కోసం కార్యక్రమం**





రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -23(అక్షరం న్యూస్ )

ప్రజా శ్రేయస్సే పోలీసుల ధ్యేయమని రాజన్న సిరిసిల్ల డీస్పీ చంద్ర శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం పోలీసులు-మీ కోసం కార్యక్రమంలో భాగంగా ముస్తాబాద్ మండలం లోని చీకోడ్, మొర్మపూర్, సేవాలాల్ తండా గ్రామాలను సందర్శించారు. గ్రామాలలో ఎస్ ఐ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మీ కోసం ఏర్పటు చేసిన కార్యక్రమం లో పాల్గొన్నారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అంటరానితనాన్ని ఆచరించడం.నేరం అన్నారు గ్రామల్లో పంచాయతీ ల పేరిట కుల బహిష్కరణ లాంటి చేపడితే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ వ్యక్తులకు తాగి వాహనాలు నడిపితే కలిగే నష్టాల గూర్చి వివరించారు. మద్యం తాగి వాహనాలు నడిపి ఇతరుల మరణాలకు కారణం కారాదన్నారు. ట్రాఫిక్ నిబంధనలు, పెండింగ్ చలాన్లు, హెల్మెట్ ధారణ, తదితర విషయాలపై అవగాహన కల్పించారు. . పోలీసులు చేసే వాహన తనిఖీలు కేవలం ప్రజల ప్రాణరక్షణ కోసమేనన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మద్యంసేవించి వాహనాలు నడపడం వల్లనే జరుగు తున్నాయని అన్నారు. యువత మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, తల్లిదండ్రులు కన్న కలలు కల్లలు చేయవద్దన్నారు.పిల్లలపై ప్రేమతో ఎంతో మంది తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇచ్చి వారి పిల్లలను వారే ప్రమాదంలోకి నెడుతున్నారని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారుమైనర్లు వాహనాలు నడిపినా, మైనర్లకు వాహనాలు ఇచ్చినా అది చట్టరీత్యా నేరమన్నారు. ప్రమాదమనేది ఏ రూపంలో ఎప్పుడు, ఎలా వస్తుందో తెలియని పరిస్థితులు ఉన్నాయని, తల్లిదండ్రులు అజాగ్రత్త, నిర్లక్ష్యంతో తమ పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలను కొని తెచ్చుకుంటున్నారని తెలిపారు. క్షణికానందం కోసం మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు.గంజాయి, మద్యం, జూదంవంటి వ్యసనాలకు దూ రంగా ఉండాలన్నారుగ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సంఘ విద్రోహ శక్తులకు సహకరించే వారిపై కఠిన చర్యలు తీసు కొంటామన్నారు. యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో ఎస్ ఐ పోలీస్ సిబ్బంది ఆయా గ్రామల గ్రామస్తులు పాల్గొన్నారు

## ప్రభుత్వ గురుకులాలు, వసతిగృహాల నిర్వహణ మెరుగ్గా చేపట్టాలి...

**అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్**





ఖమ్మం /తల్లాడ జూన్ 24 (అక్షరంన్యూస్)

ప్రభుత్వ గురుకులాలు, వసతిగృహాల నిర్వహణ మెరుగ్గా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంక్షేమ శాఖల అధికారులు, ఆర్సిఓ లు, వసతిగృహ, గురుకులాల ప్రిన్సిపాళ్లతో అదనపు కలెక్టర్, నిర్వహణపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరిశుభ్రత, వసతి, భోజన సదుపాయాల్లో ఎక్కడ లోపాలు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. లోగడ మిగులు కిరాణా సరుకులు తీసి, తాజా సరకులు వాడాలన్నారు. మెనూ ఖచ్చితంగా పాటించాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం, కూరలు, పండ్లు, గుడ్లు అందజేయాలన్నారు. నాణ్యతా లోపాలను ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు. కలెక్టర్, అదనపు కలెక్టర్లు రాండం గా తనిఖీలు చేపడతారని, నిర్వహణలో నిర్లక్ష్యం కనిపిస్తే, చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష లో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, సంక్షేమ శాఖల ఆర్సీవోలు, వసతిగృహాలు, గురుకులాల ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసి తీరుతాం

- కొత్తగూడెం ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూ.124.48 కోట్లతో మంచినీటి పథకం
- కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధితో పాటు ఇతర ప్రాంతాలకు 150 కి.మీ మేరా నూతన పైపులైన్లు ఏర్పాటు
- 27న అభివృద్ధి పనుల శంకుస్థాపనకు రానున్న భట్టి, కోమరెడ్డి, తుమ్మల, పొంగులేటి
- కొత్తగూడెం పాల్వంచ ను కలిపి మున్సిపల్ కార్పోరేషన్ కు కృషి విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే: కూనంనేని



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జూన్.24/ అక్షరం న్యూస్ : కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూ.124.48 కోట్ల సంయుక్త నిధులతో మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశిరావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక తాటిపెల్లి రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచినీటి పథకం శంకుస్థాపనకు ఈ నెల 27న ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టివిక్రమార్కతో పాటు జిల్లా ఇంచార్జ్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. కొత్తగూడెంలో మంచినీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇందుకు శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచన చేసామన్నారు. కిన్నెరసాని నుండి కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధితో పాటు ఇతర ప్రాంతాలకు 150 కి.మీ మేరా నూతన పైపులైన్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఇందు కోసం ఖర్చుయ్యే మొత్తంలో 60 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు, 30 శాతం రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు 10 శాతం మున్సిపల్ నిధులు వెచ్చిస్తారని అన్నారు. ఈ నీటి పథకంలో భాగంగా ఇల్లెందు క్రాస్ రోడ్డు వద్ద 2.65 లక్షల లీటర్ల నీటిని ప్రతి రోజు శుద్ధి చేసే ఫిల్టర్ బెడ్ ఏర్పాటు చేసి శుద్ధి చేసిన నీటిని హైలెవల్ ట్యాంకులకు సరఫరా చేసి అక్కడి నుండి ఇంటింటికీ సరఫరా చేస్తారని , ఇందు కోసం పాత కొత్తగూడెంలో 20 లక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకు, విశ్వనాథ్ కాలనీలో 10 లక్షల లీటర్లు, రామవరంలో 8 లక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకులు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. పైపులైన్ల నిర్మాణం సమయంలో పాతపైపులైన్ల లీకులను పూడ్చటంతో పాటు ప్రతీ ఒక్కరికీ నీరు సరఫరా అయ్యేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా అనునిత్యం పర్యవేక్షణ చేస్తూ ప్రజా కట్టడాలు కలకాలం నిలిచేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా రూ.4కోట్లతో పోస్టాఫీస్ సెంటర్, జివి మాల్ ఏరియాలతో పాటు సెయింట్ మేరీస్ స్కూల్ ఎదురుగా వర్షపు నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వర్షపునీరు రోడ్లపై నిలవకుండా చర్యలను ఈ వర్షాకాలంలో నే పూర్తి చేస్తామని, మరో వైపు గోదుమ వాగులో కలిసే డ్రైనేజీల డిజైన్ చేస్తున్నట్లు వివరించారు. అదే విధంగా ముర్రేడువాగుపై రెండో వంతెన పనులు పూర్తి కాగానే ఆ బ్రిడ్జీతో పాటు వేపలగడ్డ వద్ద ఏర్పాటు చేసిన రైల్వే వంతెనను మరో సారి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ముర్రేడు వాగు ఇరువైపులా కోతకు గురికాకుండా రూ.30 కోట్లతో రివిట్మెంట్ వాల్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు చేసి ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిపారు. సింగరేణి, కేటిపిఎస్ సిఎస్ఆర్ స్కీం నిధులు సక్రమంగా విడుదలయ్యేలా చూసి పాల్వంచతో పాటు కొత్తగూడెంలోన్ని అన్ని ప్రాంతాలకు రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేస్తామన్నారు. కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలను కలుపుతూ మున్సిపల్ కార్పోరేషన్గా చేసేందుకు ప్రభుత్వానికి నివేదిక సమర్పించామని, దీనిపై అధ్యయనం జరుగుతోందన్నారు. ఎయిర్ పోర్ట్ విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని, సీతారామ ప్రాజెక్టు జలాలు కొత్తగూడెం నియోజక వర్గ పరిధిలోని ప్రతీ ఎకరాకు అందేలా ప్రభుత్వాన్ని కోరామని, అందుకు సానుకూల స్పందన లభించిందన్నారు. కేటిపిఎస్ లో 800 మెగావాట్ల విద్యుత్ స్టేషన్ ఏర్పాటుకు చేసేందుకు కృషి చేస్తున్నామని, త్వరలో బైపాస్ రోడ్లు, స్పోర్ట్స్ కాంప్లెక్స్ విషయంలో ప్రభుత్వంతో కూలంకుషంగా మరోసారి చర్చించి నిధులు రాబట్టేందుకు కృషి చేస్తామని. ఎన్.ఎం.డిసి ని కూడా అభివృద్ధి పనులకు ఉపయోగించడం జరుగుతుందని,

కొత్తగూడెం నియోజకవర్గం రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేంకు అన్ని విధాలా ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చి అభివృద్ధి చేసి తీరుతామని స్పష్టం చేశారు.

### సింగరేణి పరిరక్షణకు ఎంతటి త్యాగాలకైనా సిద్ధం

సింగరేణిని ప్రైవేటీ కరణ చేసి బొగ్గు గనులు వేలం వేసేందుకు నరేంద్రమోడి ఆధ్వర్యంలో కేంద్ర యోచిస్తోందని, దీనికి ఇక్కడి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సిద్ధపడుతున్నారని, తెలంగాణ కొంగుబంగారమైన సింగరేణిని కాపాడుకునేందుకు ఎంతటి త్యాగాలకైనా సిద్ధమే అని కూనంనేని స్పష్టం చేశారు. 80 శాతం ఇప్పటికే ప్రైవేటీ కరణవైపు నడుస్తోందని, కోయగూడెంలో అరవిందో కంపెనీ పనులు చేస్తోందని, రామకృష్ణాపురం, సత్తుపల్లి మైన్లను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే కుట్రలు సాగుతున్నాయన్నారు. గుజరాత్, ఒడిస్సాలో బొగ్గు గనులను ప్రభుత్వమే నిర్వహిస్తుంటే ఇక్కడ ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. సింగరేణి పరిరక్షణకు త్వరలో కార్యచర్యణ ప్రకటిస్తామని, ఆమరణదీక్ష చేసి రక్షించుకుంటామని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, దుర్గరాశి వెంకన్న, చలగంటి శ్రీనివాస్, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, పి సత్యనారాయణ చారి, మునిగడప పద్మ, కాసుల ఉమారాణి, విజయలక్ష్మీ, బండి నర్సింహా, అనీల్, సత్యభామ, విమల, ఆమని, వేణు, ప్రసాద్, దుర్గ, కో ఆప్షన్ సభ్యులు అనురాధ, బుచ్చయ్య, నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, శ్రీధర్, దుర్గాప్రసాద్, మసూద్, రావి రాంబాబు, శ్రీరాములు, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి, త్వరితగతిన పరిష్కరించాలి...

**అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్**






ఖమ్మం/ తల్లాడ జూన్ 24 (అక్షరంన్యూస్)

ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం చేపట్టి, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను పరిష్కార నిమిత్తం ఆదేశిస్తూ, సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామం నుండి ఈదబోయిన మల్లయ్య, తనకు సర్వే నెం. 1601 లో 12 కుంటల భూమి కాల్వ భూసేకరణ క్రింద తీసుకున్నట్లు, నష్టపరిహారం రాలేదని, ఇప్పించుటకు కోరగా, జిల్లా ఇర్రిగేషన్ అధికారిని తగుచర్య కై అదనపు కలెక్టర్ ఆదేశించారు. బోనకల్ మండలం నారాయణపురం నుండి కాట్ర రామకృష్ణ, సర్వే నెం. 257, 258, 259 లలో. 4.12 కుంటల భూమిలో తమ తండ్రి గారి వాటా నుండి 2.12 కుంటల భూమికి గాను 1.30 కుంటల భూమి మాత్రమే పాస్ బుక్ లో నమోదు అయినట్లు, మిగతా భూమి నమోదుకు కోరగా, బోనకల్ తహశీల్దార్ ను పరిశీలించి, చర్యలకై ఆదేశించారు. రఘునాధపాలెం మండలం వి.వెంకటాయపాలెం నుండి ఏ. పద్మ, తమ భూమి, విజయవాడ- నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే క్రింద సేకరణ చేశారని, స్థల స్వభావం మార్పు చేసి, మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం ఇప్పించగలందులకు కోరగా, ఖమ్మం ఆర్డీవో ను తగుచర్య కై ఆదేశించారు. స్థానిక మామిళ్లగూడెం నుండి జి. రంగమ్మ, తనకు స్వాతంత్ర్య సమరయోధుల క్రింద గుడిమల్ల సర్వే నెం. 289 లో 2011 లో ఇంటి స్థలం ఇచ్చారని, అట్టి స్థలం గుట్టలతో ఇల్లు కట్టుకోవడానికి అనువుగా లేదని, అనువుగా ఉన్న మరో స్థలం ఇప్పించగలందులకు కోరగా, ఖమ్మం ఆర్డీవో ను తగుచర్యకై ఆదేశించారు. విఎం. బంజర, పెనుబల్లి మండలం నుండి బండారు మణికంఠ, తనకు ఉపాధి కొరకు మీసేవా కేంద్రం మంజూరు కు కోరగా, ఇడిఎం కు తగుచర్య కై అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం, ఖానాపురం హావేలి లో స్వాతంత్ర్య సమరయోధులకు సర్వే నెం. 37 లో ఇచ్చిన ప్లాట్లకు మౌళిక సదుపాయాల కల్పనకు ప్లాటుదారులు కోరగా, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ ను పరిశీలించి, తగుచర్యకై ఆదేశించారు. ఖమ్మం నుండి భూక్యా జ్యోతి, తాను ఏఎన్ఎం గా పనిచేసినట్లు, వైద్య, ఆరోగ్య శాఖలో ఏఎన్ఎం పోస్టు ఇప్పించగలందులకు కోరగా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి ని పరిశీలనకై ఆదేశించారు. చందుపట్ల గ్రామం, కల్లూరు మండలం నుండి తిరుపతి రావు, తన కుమార్తె పరీక్ష వ్రాయగా, పాల్వంచ టిజి డబ్ల్యూఆర్ఎస్ లో సీటు వచ్చినట్లు, దగ్గరలోని కల్లూరు సాంఘీక సంక్షేమ గురుకులం లో సీటు ఇప్పించుటకు కోరగా, పరిశీలనకై జిల్లా సాంఘీక సంక్షేమ అధికారిని ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం నుండి ఎస్ కె. జాని మహ్మద్ తనకు ఇల్లు, పెన్షన్ మంజూరు కు కోరగా, పరిశీలనకై తహశీల్దార్ ను ఆదేశించారు. కొనిజర్ల మండలం సింగరాయపాలెం గ్రామం నుండి ఎస్కె. ఉబెదుల్లా, తనకు వికలాంగుల పెన్షన్ మంజూరుకు కోరగా, తగుచర్యకై డిఆర్డీవో ని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

ప్రజావాణి కార్యక్రమ అనంతరం అధికారులతో, అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించి, సీఎంఓ ప్రజావాణి దరఖాస్తులు జిల్లాల్లో వివిధ శాఖలకు సంబంధించి 328 పెండింగులో ఉన్నట్లు, ఇట్టి దరఖాస్తులు యుద్ధప్రాతిపదికన పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో ఎం. రాజేశ్వరి, జెడ్పి సిఇఓ వినోద్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో వర్షాలు కురవాలని గ్రామ దేవతకు "జలాభిషేకం"

**-జలాభిషేకంలో పాల్గొన్న కౌన్సిలర్ బొల్గం నాగరాజుగౌడ్**



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూన్ 24 (అక్షరం న్యూస్) సకాలంలో వర్షాలు కురవాలని గ్రామ దేవతకు జలాభిషేకం చేశారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పదవ వార్డ్ చిన్న బోనాల బిజెపి కౌన్సిలర్ బొల్గం నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో ప్రజల సహకారంతో డప్పు సప్పులతో ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవతకు జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాగరాజుగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగం వర్ష దారంతోని పంటలు పండిస్తున్నారని అన్నారు. సకాలంలో వర్షాలు కురవాలని రైతులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆ గ్రామ దేవతను ప్రార్థించారు. రైతులు విత్తనాలు వేసిన సమయానికి వర్షాలు కురవడం వల్ల పంటలు సమృద్ధిగా పండుతాయని అన్నారు. గ్రామ కులసంఘ పెద్దలతో ఈరోజు గ్రామ దేవతలకు జలాభిషేకం చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు, మరియు మహిళలు, యువకులు కులసంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు ఢిల్లీలో ఆర్ఆర్ఆర్ ప్రమాణ స్వీకారం..

**హాజరు కానున్న సీఎం రేవంత్ ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి**



ఖమ్మం/తల్లాడ జూన్ 24 (అక్షరంన్యూస్)

ఖమ్మం: ఖమ్మం ఎంపీగా గెలుపొందిన రామసహాయం రఘురాంరెడ్డి మంగళవారం పార్లమెంట్ లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి.. రాష్ట్ర%శీ%లోనే భారీ మెజారిటీతో రెండో స్థానంలో నిలిచిన విషయం విదితమే. తాజాగా పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో రెండో రోజైన మంగళవారం లోక్ సభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. రఘు రాం రెడ్డి తో పాటు తెలంగాణ నుంచి గెలిచిన మరో ఏడుగురు కాంగ్రెస్ పార్టీ ఎంపీలు కూడా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రమాణ స్వీకారానికి హాజరయ్యేందుకు ఇప్పటికే ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ఇతర మంత్రులు, ముఖ్యనాయకులు ఢిల్లీ చేరుకున్నారు. రఘురాం రెడ్డి ప్రమాణ స్వీకారం కోసం ఉభయ జిల్లాల నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కూడా తరలివెళ్లారు.

## కేంద్ర రక్షణ శాఖ మంత్రిని కలిసిన ముఖ్యమంత్రి, ఎంపీలు రఘురాం రెడ్డి బృందం..



ఖమ్మం/తల్లాడ జూన్ 24 (అక్షరంన్యూస్)

ఖమ్మం: కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తో కలిసి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి, తెలంగాణ నుంచి ఎన్నికైన కాంగ్రెస్ ఎంపీలు సోమవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా రఘురాం రెడ్డితో పాటు మిగతా లోక్ సభ సభ్యులకు కేంద్ర మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న కీలక అంశాలను కేంద్ర మంత్రి ముందు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో రఘురా%శీ% రెడ్డి తో పాటు ఇతర ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, చామల కిరణ్ రెడ్డి, సురేష్ షేట్కర్, రఘువీర్ రెడ్డి, కడియం కావ్య, గడ్డం వంశీ ఉన్నారు .

## వర్షాలు కురవాలని తల్లాడలో ముత్యాలమ్మకు జలాభిషేకం..



ఖమ్మం/తల్లాడ జూన్ 24 (అక్షరంన్యూస్)

ఈ ఖరీఫ్ సీజన్ లో వర్షాలు సకాలంలో కురిసి పంటలు పండాలని తల్లాడ పట్టణ పెద్దలు, ప్రజలు ఆదివారం రాత్రి ముత్యాలమ్మ, గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ అమ్మవారికి మామిడి తోరణాలు కట్టి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా స్థానిక అర్చకులు సతీష్ శర్మ చే ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు సకాలంలో కురిసి పంటల పండి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జవ్వాజి నరసింహారావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, దగ్గుల నాగిరెడ్డి, నంబూరి మోహన్ రావు, దగ్గులా జనార్దన్ రెడ్డి కేతేపల్లి భాస్కర్ రావు, వేమిరెడ్డి మోహన్ రావు, వేమిశెట్టి నాగన్న, రాయల తిరుమలయ్య, మొక్క బసవయ్య, హక్కుల హరీష్ రెడ్డి, వెంకటయ్య, సురేష్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలి ...

- శ్రీశైల మల్లికార్జున, భ్రమరాంబిక అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఆశించాను..
- శ్రీశైలం హైడల్ ద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తికి సమీక్ష ...
- తెలంగాణలో రెప్పపాటు కూడా కరెంటుకోతలు లేవు.
- శ్రీశైలంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- మల్లు కుటుంబ సభ్యులు ..



ఖమ్మం/ తల్లాడ జూన్ 24 (అక్షరంన్యూస్)

ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉన్న వారి అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని, శ్రీశైల మల్లికార్జున, భ్రమరాంబిక అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆశించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. సోమవారం ఆయన కుటుంబ సభ్యుల తో పాటు, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ,

రాజేష్, మెగా రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎన్నం శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి శ్రీశైల మల్లికార్జున దర్శనం చేసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇరు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి, ఋతుపవనాలు బలంగా వీచాలని, పంటలు సమృద్ధిగా పండాలని ఆ దేవుని ప్రార్థించాను అని తెలిపారు. కరువు కాటకాలు అనేవి లేకుండా అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని, ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉన్నా ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఋతుపవనాలు రాకముందే శ్రీశైలం హైడల్ ప్రాజెక్టును సమీక్షించి తద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తికి కావాల్సిన చర్యలు చేపట్టడమే తన పర్యటన ఉద్దేశం అన్నారు. నాటి కాంగ్రెస్ పెద్దలు ముందుచూపుతో నిర్మించిన బహుళార్ధక సార్ధక ప్రాజెక్టుతో మన జీవితాల్లో వెలుగులు నిండాయి. అమర జీవులకు నివాళులు అన్నారు. శ్రీశైలం హైడల్ ప్రాజెక్టు ద్వారా అత్యధిక స్థాయిలో విద్యుత్తు ఉత్పత్తికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవు, 2029-30 వరకు కావలసిన విద్యుత్తు తెలంగాణ రాష్ట్రంలో అందుబాటులో ఉందని ఆయన తెలిపారు.

## సంక్షేమ హాస్టల్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- ప్రభుత్వ నిబంధనల మేరకు విద్యార్థులకు వసతులు కల్పించాలి
- హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



పెద్దపల్లి, ప్రతినిధి జూన్-24: అక్షరం న్యూస్

సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష పెద్దపల్లిలో ఉన్న సోషల్ వెల్ఫేర్ బాలికల సంక్షేమ హాస్టల్, రంగంపల్లిలోని బీసి బాలుర సంక్షేమ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంక్షేమ హాస్టల్స్ ను ఆసాంతం పరిశీలించిన కలెక్టర్ హాస్టల్ లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ హాస్టల్ లో చదువుతున్న విద్యార్థులు ఏ తరగతి చదువుతున్నారు, పాఠశాలలో తరగతులు ప్రారంభమయ్యాయా, పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ అందించారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భోజన వివరాలను విద్యార్థుల నుంచి తెలుసుకున్నారు. హాస్టల్ లో అందిస్తున్న ఆహారం రుచిగా, శుభ్రంగా ఉంటుందా, కోడి గుడ్డు, పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా వివరాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం హాస్టల్స్ లో స్టాఫ్ టైం టేబుల్, వివరాలను, బాయ్స్ హాస్టల్ లోని టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

## రైతు రుణమాఫీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ..సీఎం రేవంత్ రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం..




ఖమ్మం/ తల్లాడ జూన్ 24 (అక్షరంన్యూస్)

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ చేయాలని నిర్ణయం తీసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు క్యాంపు కార్యాలయం నందు మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పువ్వాలా దుర్గాప్రసాద్ ,నగర మేయర్ పూనకొల్లు నీరాజ , జిల్లా నాయకులు సాధు రమేష్ రెడ్డి , మిక్కిలినేని నరేంద్ర , తుపాకుల ఎలగొండ స్వామి, కొత్త సీతారాములు , వడ్డే బోయిన నరసింహారావు ,నాగండ్ల దీపక్ చౌదరి, కార్పొరేటర్లు కమర్తపు మురళి,దుద్దు కురి వెంకటేశ్వర్లు,కొత్తపల్లి నీరజా, పాలపు వెంకటరమణ, మల్లీడు వెంకటేశ్వర్లు, మల్లీడు జగన్,పల్లెబోయిన చంద్రం గజ్జల వెంకన్న, లకావత్ సైదులు,మందడపు మనోహర్, పుచ్చకాయల వీరభద్రం, అబ్దుల్ రషీద్, తాత రఘురాం, బమ్మిడి శ్రీనివాస్,కమతం రామకృష్ణ, పాలకుర్తి నాగేశ్వరరావు, బాణాల లక్ష్మణ్, తల్లాడ రమేష్, కలవకుంట్ల గొపాల్,ధనలా వెంకటరమణ నాగుల్ మీరా, గుంటుపల్లి శ్రీదేవి,మేదరమట్ల స్వరూపారాణి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

## సీఎం రేవంత్ రెడ్డి రైతు బంధవుడు

- మల్లాపూర్ గ్రామంలో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 24 (అక్షరం న్యూస్)

మండలంలోని మల్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రైతు బాంధావుడని అన్నారు.ఒకేసారి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేయడం ద్వారా ప్రతి పల్లెలో పండుగ వాతావరణం నెలకొందని ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేయడాన్ని హర్షిస్తున్నామని గత భారాస ప్రభుత్వంలాగా విడతలవారీగా కాకుండా ఏక కాలంలో రైతు రుణమాఫీ చేస్తా అని అనడం కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్గొండ /అడవిదేవులపల్లి/ జూన్ 25/ అక్షరం టౌన్ న్యూస్ :

జిల్లా కలెక్టరు ఆదేశాల ప్రకారం సోమవార%శీ% నాడు ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసి ఉదయం.10.30 నుండి మధ్యాహ్నం.2.00 గం.ల వరకు పిర్యాదుల స్వికరణ చేయడం జరిగింది ప్రజావాణి కార్యక్రమానికి పరిశీలన నిమిత్తం జే.శ్రీనివాస్ అదనపు రెవిన్యూ కలెక్టరు హాజరై దరఖాస్తుల స్వీకరణ రిజిష్టర్ మరియు ఆన్లైన్ పక్రియ పరిశీలన జరిపి సంతృప్తి వ్యక్త పరిచారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన అర్జీలకు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి వారికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి %ూ%.శ్రీకాంత్ ఎంపీడీవో, కరుణాకర్ రావు తహసిల్దార్ సురేష్ బాబు మండల పరిషత్ అధికారి మండల వైద్య అధికారి, మండల వ్యవసాయ అధికారి తదితర మండల అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## పరిసరాల పారిశుభ్రత తోనే ఆరోగ్యం..

**ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రత్న మనోహర్**



ఖమ్మం/ తల్లాడ జూన్ 24 (అక్షరంన్యూస్)

పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యంగాఅని డాక్టర్ రత్న మనోహర్ అన్నారు.తల్లాడ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఐ రత్న మనోహర్ ఆధ్వర్యంలో నూతనకల్ గ్రామంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ వర్షాకాలంలో మన ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు ఉండటం వల్ల దోమలు వృద్ధి చెంది జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నది అని తెలియజేశారు. ఇంటి పరిసరాలలో నీరు నిలవ లేకుండా చేసుకోవాలని అదేవిధంగా పాత టైర్లు ,జాడీలు, సీసాలు ,రోల్లు, తాగి పడేసిన కొబ్బరి బోండాలు కూలర్లు మొదలైన మొదలైన వాటిలో నీటి నిల్వలు ఉండటం వల్ల డెంగ్యూ దోమలు వృద్ధి చెంది డెంగ్యూ వ్యాధిని కలగజేస్తాయని తెలిపారు. కాబట్టి ఇటువంటివి ఉంటే వెంటనే వాటిలోని నీటిని తొలగించి శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భాస్కర్ ,సూపర్వైజర్స్ పెద్ద పుల్లయ్య ,మేరమ్మ, వసంత, భద్రమ్మ ,ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## కష్టపడి చదివి ఉద్యోగం పొందిన వెంకటేశ్వర్లు అభినందించిన గ్రామస్తులు..



ఖమ్మం/ వైరా జూన్ 24 (అక్షరంన్యూస్)

వైరా మండలంలోని గరికపాడు గ్రామానికి చెందిన తెల్లూరి వెంకటేశ్వర్లు తండ్రి వీరయ్య తల్లి హైమవతి. గరికపాడు గ్రామం, వైరా మండలం, ఖమ్మం జిల్లా చాలా నిరుపేద కుటుంబంలో జన్మించి గారికపాడు గవర్నమెంట్ స్కూల్ లో చదివి పాండిచ్చేరి విశ్వవిద్యాలయం లో బీఎస్సీ,ప్లస్ ఎమ్మెస్సీ పూర్తిచేసి దాని తరువత కంపిటైవ్ ప్రిపేర్ అయ్యి ఎన్నో ఓడిదడుగులతో గవర్నమెంట్ జాబ్ తన లక్ష్యంగా ఎంతో కష్టపడి చదివి సాధించాడు. ఈ సందర్భంగా ఈ సెక్సెస్ లో భాగంగా మా తల్లిదండ్రుల స్ఫూర్తితో ఎన్నో కష్టాలు పడి కూలి పని చేసుకుంటూ చదివించి తన ఫ్రెండ్స్ కుటుంబసభ్యులు బంధువులు స్నేహితులు ఉపాధ్యులు ప్రోపిసర్స్ స్ఫూర్తితో చదివి గవర్నమెంట్ జాబ్ సాధించి జిల్లాకు మంచి పేరు తెచ్చాడు. ఈ సందర్భంగా ఆయనను గ్రామస్తులు తోపాటు పలువురు ప్రజాపతినిధులు అభినందించారు.

# కేరళంగా మారనున్న కేరళ

- **ఏకగ్రీవంగా ఆమోదించిన అసెంబ్లీ**
- **కేంద్రానికి తీర్మానం పంపిన తరవాత మార్పు**



తిరువనంతపురం,జూన్24 (అక్షరంన్యూస్)

కేరళ రాష్ట్రం పేరు మారుతోంది. కేరళ పేరును కేరళంగా మార్చే సవరణ బిల్లుకు కేరళ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఇక కేంద్రం ఆమోదించడమే ఆలస్యం.. కేరళ పేరు కేరళంగా మారుతుంది. రాష్ట్రం పేరును కేరళ నుంచి కేరళం గా మార్చాలని చిన్నచిన్న సవరణలతో సోమవారం కేరళ అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదించింది. గతంలో ఈ బిల్లును కేంద్రానికి పంపగా దిద్దుబాట్లను ఎత్తి చూపుతూ తిరిగి పంపించింది. అయితే కేరళ అసెంబ్లీ కొత్త తీర్మానాన్ని ఆమోదించింది. రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్ లో రాష్ట్రాన్ని అధికారికంగా కేరళం గా మార్చడానికి 2023 ఆగస్టు 9న కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మాణం చేసింది. రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్‌లో రాష్ట్రం పేరును కేరళంగా మార్చాలని తీర్మానంలో కేంద్రాన్ని కోరింది. అదేవిధంగా ఎనిమిదో షెడ్యూల్‌లోని అన్ని భాషల్లో పేరును 'కేరళం'గా మార్చాలని కేంద్రాన్ని కోరుతూ తీర్మానం చేశారు. అయితే వివరణాత్మక ధృవీకరణ తర్వాత అటువంటి సవరణ రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్‌లో మాత్రమే అవసరమని కనుగొనబడింది. అందుకే కొత్త తీర్మానం తీసుకువస్తున్నట్లు సీఎం వివరించారు. మలయాళంలో 'కేరళం' అనే పేరు సాధారణంగా వాడుకలో ఉందని సీఎం పినరయి తన తీర్మానంలో సూచించారు. అయితే అధికారిక రికార్డుల్లో రాష్టాన్ని 'కేరళ' అని పిలుస్తున్నారు. ఈ క్రమంలోనే తీర్మానం చేశారు.

# ఐదేళ్లలో వ్యవస్థలు సర్వనాశనం

- **కార్పోరేషన్ పెట్టి దొత్తులకు పందేరం**
- **టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్ కుమార్**

అమరావతి,జూన్24 ((అక్షరంన్యూస్)

గడిచిన ఐదేళ్లలో వ్యవస్థలను, కార్పొరేషన్లను సర్వనాశనం చేశారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ అన్నారు. వైసీపీ తొత్తులకు ఉద్యోగాల కోసం ఏకంగా కార్పొరేషన్ పెట్టి దోచిపెట్టారని మండిపడ్డారు. కంటెంట్ కార్పొరేషన్ గా ఉన్నదాన్ని ఏపీ డిజిటల్ కార్పొరేషన్ పేరు మార్చి దోచుకున్నారని ధ్వజమెత్తారు. ఒక చిన్న కార్పొరేషన్ లో 129 మంది ఉద్యోగులను తీసుకొని లక్షల్లో జీతాలు చెల్లించారని ఆరోపించారు. సగంమంది ఆఫీసుకు రాకుండా జీతాలు చెల్లించారని చెప్పారు. చైర్మన్, వైస్ చైర్మన్ల ఇళ్లలో ట్యూషన్ చెబుతున్న టీచర్లకు కార్పొరేషన్ నుంచి జీతాలు చెల్లించారన్నారు. ప్రకటనల పేరుతో సాక్షి పేపర్‌కు, ఐ ప్యాక్‌కు కోట్లు కట్టబెట్టారని సంచలన ఆరోపణలు చేశారు. ఐడ్రీమ్ యూట్యూబ్ ఛానల్ నిర్వహకుడికి డిజిటల్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చి కొన్ని వేల కోట్లు దోచిపెట్టారని ఆరోపణలు చేశారు. దోపిడీపై ప్రశ్నించిన తనకు నోటిసులు ఇచ్చిన చిన్న వాసుదేవరెడ్డి నేడు ఎక్కడికి పారిపోయారని విమర్శలు గుప్పించారు. ఈ అక్రమ దోపిడీపై చంద్రబాబు ప్రభుత్వం విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని విజయ్ కుమార్ కోరారు.

# వలంటీర్లకు ఇచ్చే పత్రికా అలవెన్స్ రద్దు

అమరావతి,జూన్24(((అక్షరంన్యూస్)

రాష్ట్రంలో గ్రామ, వార్డు వాలంటీర్లకు దినపత్రిక కొనుగోలు కోసం గతంలో ఇచ్చే అలవెన్సును ఏపీ ప్రభుత్వం రద్దు చేసింది. న్యూస్ పేపర్ అలవెన్సు కోసం ఎలాంటి చెల్లింపులు జరపవద్దని ఆదేశాలు జారీ చేసింది. గత ప్రభుత్వం అడ్డదారుల్లో తమ సొంత పత్రిక సర్క్యులేషన్ పెంచుకొనేలా.. వాలంటీర్లు పత్రిక వేయించుకోవాలంటూ రూ.200 చొప్పున చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. సొంత పత్రికకు ప్రభుత్వ నిధులు దోచిపెట్టేందుకు జగన్ ఆ జీవోలు ఇచ్చారంటూ అప్పట్లో పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో పత్రిక కొనుగోలు ఉత్తర్వులను రద్దు చేస్తూ కొత్త ప్రభుత్వం మెమో జారీ చేసింది.

## గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఎలా చేర్చుకున్నారు

- **ఆనాడొక నీతి..ఇప్పడొక నీతా**
- **బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ షబ్బీర్ అలీ**

హైదరాబాద్,జూన్24 (అక్షరంన్యూస్)

గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యలేను గంపగుత్తగా బిఆర్ఎస్‌లో చేర్చుకున్నప్పుడు నీతి సూత్రాలు ఏమయ్యాయని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ప్రశ్నించారు. ఆనాడు నిస్సిగ్గుగా చేరికలను ప్రోత్సహించి ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారని అన్నారు. ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరడాన్ని భారాస నేతలు తప్పుపడుతున్నారని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆక్షేపించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను గతంలో భారాస చేర్చుకోలేదా అని ప్రశ్నించారు. శాసనసభలో భట్టి విక్రమార్కకు ప్రతిపక్ష నేత హోదా లేకుండా చేసింది మీరు కాదా? అని నిలదీశారు. శాసనమండలిలో తనకు ప్రతిపక్ష నేత హోదా తొలగించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. భారాస పార్టీ కార్యాలయం కోసం 11 ఎకరాలు ఎందుకు..కార్యాలయం ఉన్న భూమిని ప్రభుత్వం తీసుకోవాలి. కోకాపేటలో భారాసకు ఇచ్చిన భూముల్ని వెనక్కి తీసుకొని వేలం వేయాలి. వేలం వేసిన డబ్బులు రుణమాఫీకి ఉపయోగించాలి. భారాస ఖతం అయ్యింది అని షబ్బీర్ అలీ వ్యాఖ్యానించారు.



# ర్యాష్, మైనర్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టిన ట్రాఫిక్ పోలీసులు...

- **ఈ ఏడాదిలో 225 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు కాగా 4094 ర్యాష్/స్పీడ్ డ్రైవింగ్ కేసులు నమోదు..**
- **ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు**





ఖమ్మం/తల్లాడ జూన్ 24 (అక్షరంన్యూస్)

ట్రాఫిక్ పోలీసుల తనిఖీలో ర్యాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవర్లు అధిక సంఖ్యలో పట్టుబడుతున్నారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు.ఇటీవల కాలంలో రోడ్డుప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణం మద్యం మత్తులో వాహనాలు నడపడం ఒకటైతే మరొకటి ర్యాష్ డ్రైవింగ్ అని అన్నారు. అదేవిధంగా మైనర్లు బైకులు, కార్లు నడుపుతూ వరుసగా ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు.ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన ట్రాఫిక్ పోలీసులు ప్రతిరోజు నగరంలో వాహనాల తనిఖీలు చేపడుతున్నారని తెలిపారు. ఈ ఏడాది జనవరి నుండి ఇప్పటివరకు 225 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు కాగా 4094 ర్యాష్/స్పీడ్ డ్రైవింగ్ కేసులు, 661 డ్రంకెన్ డ్రైవ్ కేసులు, 881 ర్యాంగ్ సైడ్ డ్రైవింగ్, 1087 నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై కేసులు, 993 త్రిబుల్ రైడింగ్ కేసులు నమోదు అయినట్లు తెలిపారు. గతంలో మైనర్ డ్రైవింగ్ చేస్తు పోలీసు వారికి పట్టుబడితే జరిమానా వేసి , తల్లిదండ్రులు కి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించడం జరిగిందని, ఇక నుంచి డ్రైవింగ్ చేస్తున్న మైనర్ల వాహనాలు సీజ్ చేసి, వారితో పాటు వారి తల్లిదండ్రులను న్యాయస్థానంలో హాజరు పరచడం జరుగుతుందని తద్వారా న్యాయస్థానం శిక్ష / జరిమానా విధించే అవకాశం వుంటుందని అన్నారు. కాబట్టే ఇకనైనా తల్లిదండ్రులు మైనర్ లకు వాహనం ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. మైనర్ డ్రైవింగ్, రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు గురించి అన్ని పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. తద్వార విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కొందరు యువకులు ద్విచక్ర వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి అధిక శబ్దం వచ్చే వాటిని అమర్చుతూ..పాదచారులను భయభ్రంతులు కలిగేలా రోడ్లపై

ర్యాష్ డ్రైవింగ్ తో అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, హారన్లను సైతం అదే తరహాలో అమర్చుతున్నారని, అటువంటి వారి ఆట కట్టించేందుకు ట్రాఫిక్ పోలీసు దృష్టి సారించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలకు తీసుకుంటున్నారని అందులో భాగ 80 మోడిఫైడ్ సైలెన్సర్ల తొలగించి ఒక్కో వాహనదారుడికి రూ.1,000 జరిమానా విధించామని, ఇకపై ధ్వని కాలుష్యాన్ని కల్గించే వాహనాన్ని సీజ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ముందుగా సంబంధిత వాహనానికి ఉన్న మోడిఫైడ్ సైలన్సర్ను తొలగించి, జరిమానా వేసి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. తొలగించిన సైలెన్సర్ల స్థానంలో ఆ సంస్థ ఇచ్చిన పొగగొట్టాలని అమర్చాలని సూచిస్తున్నామని పెర్కొన్నారు. ఈ డ్రైవ్లు ఇంకా కొనసాగుతాయని నిబంధనలు అతిక్రమించి తరచూ ఇలాంటి చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని అన్నారు.

అదేవిధంగా లైసెన్సు, నంబర్ ప్లేట్ నంబర్ సక్రమంగా లేని, నంబర్ ట్యాంపారింగ్ కలిగిన, నంబర్ తుడిపివేసిన వాహనాలను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని పట్టుబడిన వాహనాలపై అయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

ఖమ్మం ట్రాఫిక్ పిఎస్ నందు జనవరి 2024 నుంచి ఇ ఎ ్ ప ్ ట ి వ ం ్ క ్ ం క ా ం ట ా క ్ ట కేసులు:2641(%=ం%.20,96,500/- రూపాయల ఫైన్)నాన్ కాంటాక్ట్ /కెమెరా కేసులు: 32122(%=ం.76,69,370/- ఖీఱఅవ) % లేజర్ గన్ కేసులు: 4093 (%=ం.42,362,55 ఖీఱఅవ)%క్రేన్ కేసులు:1358(%=ం. 4,38,200/- ఖీఱఅవ)

జజ% కెమెరాల (ఇంటిలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టం) ద్వారా 3583 కేసులు పెట్టి, %=ం%.4,38,200/- రూపాయలు ఫైన్ విధించనైనది. అతివేగముగా వాహనంలో నడిపినందుకు 4094 కేసులు పెట్టి %=ూ.40,94,000/- ఖీఱఅవ% విధించనున్నది. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు:661 మైనర్ డ్రైవింగ్ కేసులు:225(%=ం.112500/- ఖీఱఅవ)% సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడిపినందుకు 547 కేసులు పెట్టి ఫైన్ గా %=ం%.5,47,000/- విధించనైనది.

సిగ్నల్ జంపింగ్ 287 కేసులు పెట్టి, %=ం%. 2,87,000/- ఫైన్ విధించనైనది.

హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపినందుకు గాను 28,088 కేసులు పెట్టి %=ం%. 41,96,700 ఫైన్ విధించనైనది.రాంగ్ సైడ్ డ్రైవింగ్ వాహనం నడిపి నందుకు నడిపినందుకు కేసులు 881 పెట్టి %=ం%. 2,00,200/- ఫైన్ విధించనైనది.

త్రిబుల్ రైడింగ్ 993 కేసులు పెట్టి రూపాయలు 1126800 ఫైన్ విధించనైనది.

విపరీతమైన శబ్దాలు చేస్తూ తిరిగే 80 బుల్లెట్ వాహనాల యొక్క సైలెన్సర్స్ తొలగించడం జరిగింది.

అలాగే వాహనంపై నెంబర్ ప్లేట్ సరిగలేని 1087 వాహనాలపై రూ. 2,17,400 ఫైన్ వేయటం జరిగింది.

అలాగే ఇకనుండి మైనర్ బాలుడు లేక బాలిక (18 %ఎతీం ఎవశ్రీశీష%) వాహనం నడుపుతూ పట్టు పడితే లేక నెంబర్ ప్లేట్ సరిగా లేకుండా వాహనం నడిపితే కోర్ట్ కి పంపటం జరుగుతుంది కావున వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనములు నడపవలసిందిగా కోరారు.

# తెలంగాణలో రహదారుల అభివృద్ధికి సహకరించండి

- **విజయవాడ 6 లేన్ల రహదారిని వెంటనే చేపట్టాలి**
- **ఉప్పల్ ప్లై ఓవర్ పనులు త్వరగా పూర్తి చేయాలి**
- **కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో చర్చించిన మంత్రి కోమటిరెడ్డి**



న్యూఢిల్లీ,జూన్24(అక్షరంన్యూస్)

రోడ్లు, రహదారుల అభివృద్ధి కోసం కేంద్రం ప్రవేశపెట్టిన 'భారత్ మాల' స్థానంలో కొత్త విధానం రాబోతోందని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. దిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని జాతీయ రహదారుల అభివృద్ధి, తదితర అంశాలపై చర్చించినట్లు చెప్పారు. హైదరాబాద్-విజయవాడ హైవేను 6 లైన్ల రహదారిగా మార్చాలని కోరాం. ఉప్పల్-ఘట్‌కేసర్ మధ్య రహదారి 40 శాతమే పూర్తయింది. ఈ విషయం మంత్రి వద్ద ప్రస్తావించగా.. రహదారి పనులు త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఉప్పల్-ఘట్‌కేసర్ ఫ్లై ఓవర్ టెండర్లు రద్దు చేసి కొత్త టెండర్లు పిలవాలని గడ్కరీ ఆదేశించారు. మంగళవారం కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, భూపేంద్ర యాదవ్‌ను కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరాం అని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. తెలంగాణలో ఓటు షేర్ పెంచుకున్నాని సుస్థిర పాలన అందిస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. 2018 నుంచి రీజనల్ రింగ్ రోడ్ పై చర్చ జరుగుతుంది కానీ ముందుకు కదలడం లేదని చెప్పారు. తమ ప్రభుత్వం వచ్చాక రీజనల్ రింగ్ రోడ్ ఎన్నికల కోడ్ వల్ల ఆలస్యం అయ్యిందని తెలిపారు. హైదరాబాద్ విజయవాడ రహదారిని 6 లైన్ల రహదారిగా మర్చాలని రోజుకి 60 వేల వాహనాలు తిరుగుతాయని చెప్పారు. 17 ప్రమాద జోన్లను గుర్తించామని తెలిపారు. త్వరగా హైదరాబాద్ - విజయవాడ రహదారిని 6 లైన్ల రహదారి పనులు చేపట్టాలని కోరామని అన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు కోసం ప్రత్యేక సమావేశం పెడతామని చెప్పారని తెలిపారు. 16 రోడ్లు పెండింగ్ లో ఉన్నాయని నూతన జాతీయ రహదారుల కోసం మరో సమావేశం ఏర్పాటు చేస్తామని వెల్లడించారని అన్నారు. ఉప్పల్ - ఘాట్ కేసర్ ఫ్లయ్ ఓవర్ టెండర్లు రద్దు చేసి కొత్త టెండర్లు పిలవాలని అధికారులకు నితిన్ గడ్కరీ ఆదేశాలు జారీ చేశారని అన్నారు. రేపు కిషన్ రెడ్డిని కలుస్తానని తెలిపారు. వచ్చే మూడేళ్లలో రీజనల్ రింగ్ రోడ్డు, విజయవాడ - హైదరాబాద్ 6 లైన్ల రహదారిని పూర్తి చేస్తామని చెప్పారు. ఇకపోతే తెలంగాణలో ఓటు షేర్ పెంచుకున్నాం.. సుస్థిర పాలన అందిస్తున్నామని అన్నారు. హైదరాబాద్ విజయవాడ రహదారిని 6 లైన్ల రహదారిగా మార్చాలన్నారు.రోజుకూ 60 వేల వాహనాలు తిరుగుతాయని, 370 చోట్ల ప్రమాద జోన్లను గుర్తించినట్లు తెలిపారు.తెలంగాణ అభివృద్ధికి సహకరిస్తామని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తెలిపారన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌ను మర్యాద పూర్వకంగా కలుస్తామని, రేపు కిషన్ రెడ్డిని కలుస్తామని తెలిపారు. భుపెంద్ర యాదవ్‌తో అటవీ పర్యావరణ అనుమతుల గురించి చర్చిస్తామన్నారు. తెలంగాణ ఎంపీల ప్రమాణస్వీకారానికి హాజరవుతునట్లు తెలిపారు. తాను అభిపవృద్ధి పనుల కోసం వచ్చానని స్పష్టం చేశారు. నేషనల్ హైవే నిధులు ఎక్కువగా తెలంగాణకు ఇవ్వాలని కోరామన్నారు.

# స్వర్ణముఖిలో చెక్‌డ్యామ్‌కు లభించని మోక్షం

**ప్రతిపాదనలకే పరిమితం అయిన నిర్మాణాలు**

అనంతపురం,జూన్24(అక్షరంన్యూస్)

స్వర్ణముఖి నదిలో నీరు లేకపోతే భూగర్భ జలాలు కూడా ఇంకిపోతున్నాయి. ఇందులో తలపెట్టిన చెక్‌డ్యామ్‌ల వల్ల నీరు ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. తక్షణం వీటినిచేపట్టాలని కోరుతున్నారు. అయితే రెండు చోట్ల తలపెట్టిన చెక్‌డ్యాంల నిర్మాణాలు ప్రతిపాదనలకే పరిమితమాయ్యాయి. అగళి మండలంలో స్వర్ణముఖి నది పరిసర ప్రాంతాలలోని బొమ్మరసనపల్లి, రాగేనింగనహళ్లిలతో పాటు మరో నాలుగు గ్రామాలలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. వెయ్యి అడుగులు తవ్వించినా చుక్కనీరు దొరకడం కష్టసాధ్యంగా మారింది. ఎటువంటి సాగునీటి వనరులు లేకపోవడంతో ఆ ప్రాంత రైతులు వర్షాధారిత పంటలపైనే ఆధారపడుతున్నారు. దశాబ్దకాలంగా సరైన వర్షాలు కురవకపోవడం, చెరువులు, కుంటలకు నీరు చేరకపోవడం, కురిసిన వర్షపు కూడా వృథా అవుతుండడంతో భూగర్భజలాలు అడుగంటిపోయి ఉన్న బోరుబావులు ఎండిపోతున్నాయి. కర్ణాటక సరిహద్దులోని అగళి ప్రాంతంలో స్వర్ణముఖి నది ప్రవహిస్తోంది. ప్రవహించిన కొద్ది రోజులు ఆ పరిసర ప్రాంతాలలో భూగర్భజలాలు పెంపొందుతాయి. మళ్లీ భూగర్భ జలాలు అడుగంటిపోయి నీటిఎద్దడి తీవ్రరూపం దాల్చుతోంది. నది సమీపంలోని గ్రామాలలో కూడా తాగు, సాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉంటుంది. అక్కడక్కడ ఉన్న తోటలు కూడా ఎండిపోతుండడంతో వాటిని కాపాడుకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది.



కొంతమంది రైతులు వేసవిలో తోటలను కాపాడుకునేందుకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందించి తడులు పెట్టుకున్నారు. స్వర్ణముఖి నదిలో సబ్‌సర్ఫేస్ చెక్‌డ్యాంల నిర్మాణం చేపట్టేందుకు అధికారులు పరిశీలించారు. ఆ నదిలో రెండు చోట్ల ఈ చెక్‌డ్యాం నిర్మాణాలు చేపడితే ఒక్కొక్క చెక్‌డ్యాం పరిధిలో కిలోమీటరు వరకు భూగర్భజలాలు పెంపొందుకు అవకాశముంటుందని సంబంధిత శాఖ అధికారుల సమాచారం. ఇందుకు సంబంధించి గ్రౌండ్ వాట ర్ లెవల్ డిపార్టుమెంట్ అధికారులు కూడా పరిశీలించి చెక్‌డ్యాంల నిర్మాణానికి క్లియరెన్స్ ఇచ్చారు. దీంతో ఇరిగేషన్‌శాఖ వారు రెండు చోట్ల చెక్‌డ్యాంల నిర్మాణానికి రూ.2.30 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. అయితే ఇప్పటి వరకు నిధులు మంజూ రు కాలేదు.

# రాజ్యాంగ రక్షణకు కట్టుబడి ఉన్నాం

**మోడీ దాడిని ఇక అనుమతించబోం**

**ప్రభుత్వాన్ని రక్షించుకునే పనిలో ప్రధాని**

న్యూఢిల్లీ,జూన్24(అక్షరంన్యూస్)

ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి 15 రోజుల్లోనే పరీక్షల్లో అవకతవకలు, ఉగ్రదాడులు వంటివి చోటుచేసుకున్నాయని.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాత్రం తన ప్రభుత్వాన్ని కాపాడుకునే పనిలో నిమగ్నమయ్యారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. కేంద్ర సర్కారు రాజ్యాంగంపై దాడి చేస్తోందని ఆరోపిస్తూ.. దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. అంతకుముందు పార్లమెంటు ప్రాంగణంలోనూ రాహుల్ ఇదే విధమైన వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగంపై దాడి ఆమోదయోగ్యం కాదు. రాజ్యాంగాన్ని ఏ శక్తి తాకలేదు. మేం దానిని కాపాడతాం. ఈ విషయంలో మా సందేశం ప్రజల వద్దకూ చేరుతోంది అని మీడియాతో రాహుల్ పేర్కొన్నారు. అనంతరం 'ఎక్స్' వేదికగా ఎన్డీయే సర్కారుపై విమర్శలు గుప్పించారు. అధికారంలోకి వచ్చిన 15 రోజుల్లోనే రైలు ప్రమాదాలు, కశ్మీర్‌లో ఉగ్రదాడులు, నీట్, యూజీసీ నెట్ పరీక్షల వివాదాలు, పాలు, గ్యాస్, టోల్ ధరల పెంపు, కార్చిచ్చులు, నీటి సంక్షోభం, వడదెబ్బ మరణాల వంటివి చోటుచేసుకున్నాయని ట్వీట్ చేశారు. ఇంత జరుగుతున్నా.. ప్రధాన మంత్రి మాత్రం తన ప్రభుత్వాన్ని కాపాడుకునే పనిలో బిజీగా ఉన్నారని రాహుల్ గాంధీ విమర్శించారు. బలమైన ప్రతిపక్షం కేంద్ర సర్కారుపై ఒత్తిడిని కొనసాగిస్తుందని చెప్పారు. ప్రజల తరఫున గొంతుకను వినిపించడంతోపాటు జవాబుదారీతనం లేకుండా ప్రధాని తప్పించుకోవడాన్ని అడ్డుకుంటుందని తెలిపారు. అంతకుముందు.. 18వ లోక్‌సభ తొలి సమావేశాల ప్రారంభం వేళ 'ఇండియా' కూటమి నేతలు రాజ్యాంగ ప్రతిని చేతపట్టి లోక్‌సభ ఛాంబర్‌వైపు ప్రదర్శనగా వెళ్లారు. ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాలు రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని, దీనిని ఇండియా కూటమి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోదని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలో ఆయన సోమవారం విలేఖరులతో మాట్లాడారు. ఈవిధమైన దాడి తమకెవరికీ అంగీకారం కాదని పేర్కొన్నారు. ప్రతిపక్షాల సందేశం ప్రజలకు చేరుతోందా? అన్న ప్రశ్నకు సమాధానం ఇస్తూ తమ సందేశం ప్రజలకు చేరుతోందన్నారు. ఏ శక్తీ రాజ్యాంగాన్ని తాకలేదని, దాన్ని తాము రక్షిస్తామని చెప్పారు. ఇదిలా ఉండగా 18వ లోక్‌సభ మొదటి సమావేశాలు ప్రారంభం సందర్భంగా ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ ప్రాంగణంలో నిరసన తెలిపారు. రాజ్యాంగ ప్రతిని చేతపట్టుకుని రాజ్యాంగాన్ని రక్షించాలని నినాదాలు చేశారు. తరువాత ఎక్స్ పోస్ట్‌లో రాహుల్ నరేంద్రమోడీపై విమర్శలు గుప్పిస్తూ తన ప్రభుత్వాన్ని కాపాడుకునే పనిలో మోడీ నిమగ్నమయ్యారన్నారు. బలమైన విపక్షం ఇండియా కూటమి ప్రజల గొంతు బలంగా వినిపిస్తుందని, ప్రధాని మోడీ జవాబుదారీ కాకుండా తప్పించుకోకుండా చూస్తామన్నారు.




# శ్రీశైలంలో స్వామిని దర్శించుకున్న మంత్రి భట్టి

**ఎడమగట్టు అధికారులతో చర్చకు వచ్చినట్లు వెల్లడి**

నంద్యాల,జూన్24(అక్షరంన్యూస్)

శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవారిని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దంపతులు మంగళవారం దర్శించుకున్నారు.ఆలయ మర్యాదలతో ఆలయ ఈవో పెద్దిరాజు, అర్చకులు స్వాగతం పలికారు. శ్రీస్వామి అమ్మవారిని దర్శించుకుని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక పూజలు చేశారు. డిప్యూటీ సీఎం వెంట దర్శనంలో మంత్రి జూపల్లి కృష్ణారావు తెలంగాణ కు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ఇరు రాష్ట్రాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని రుతుపవనాలు మెండుగా రావాలని కరువు, కాటకాలు లేకుండా చూడాలని పంటలు బాగా పండాలని మల్లన్నస్వామిని వేడుకున్నానని తెలిపారు. శ్రీశైలం ఎడమగట్టు విద్యుత్ కేంద్రం అధికారులతో విద్యుత్ ఉత్పత్తిపై చర్చించడానికి శ్రీశైలం వచ్చానని చెప్పారు. శ్రీశైలం హైడల్ పవర్ ప్రాజెక్టు చాలా ముఖ్యమైనదని, గొప్ప ప్రాజెక్టు కట్టిన ఆనాటి నాయకులు స్మరిస్తూ ధన్యవాదాలు చేశానని అన్నారు. శ్రీశైలం ఎడమగట్టు హైడల్ పవర్ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి కోసం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తికి ఎటువంటి కొరత లేకుండా కావలసిన చర్యలు ఇప్పటికే చేపట్టామన్నారు, భవిష్యత్తులో 2029-30 వరకు విద్యుత్ ఉత్పత్తికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.





## అధ్వాన్నంగా గ్రామీణ రోడ్లు

- **వర్షాలతో దెబ్బతిన్న రహదారులు**

కడప,జూన్ 24((అక్షరంన్యూస్)

గ్రామీణ ప్రాంత రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. ఇటీవల కాలంలో వేసిన నూతన తారురోడ్లు సైతం గతంలో కురిసిన వర్షం దెబ్బకు రాకపోకలకు మరింత ఇబ్బందికరంగా మారాయి. ప్రధానంగా రాయచోటి మండలంలోని పలుగ్రామాలకు వెళ్లే దారులు అడ్డదిడ్డంగా మారాయి. రాయచోటి ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్‌శాఖల పరిధిలోని పలు గ్రామీణ రోడ్లు అధ్వాన స్థితిలో ఉన్నాయి. రాయచోటి నియోజకవర్గంతో పాటు రాజంపేట పరిధిలోని సుండుప్లలె, వీరబల్లి మండలాల్లో కూడా గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రోడ్లు గుంతలమయంగా అధ్వానస్థితిలో ఉన్నాయి. తారురోడ్డు పూర్తి స్థాయిలో తారు లేచిపోయి కంకరు తేలి రోడ్డంతా గుంతలమయంగా మారడంతో ఆ మార్గంలో ప్రయాణం నరకాన్ని తలపిస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు తారురోడ్డు పనుల్లో భాగంగా కల్వర్టుల వద్ద మట్టిని తోలకుండా అలాగే వదిలేయడంతో వర్షాలకు రోడ్డు బురదమయంగా మారింది. ఈ విషయాన్ని పంచాయతీరాజ్ అధికారులతో పాటు సంబంధిత కాంట్రాక్టర్లకు, నాయకులకు చెప్పినా ప్రజల గోడును పట్టించుకున్న పాపనపోలేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రోడ్డు పనులు త్వరగా పూర్తి చేసి ఇబ్బంది లేకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు. వరదలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు అటు ఆర్అండ్‌బీ అధికారులు గానీ, పంచాయతీరాజ్ అధికారులు గానీ ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పంచాయతీరాజ్‌శాఖ కింద చేపట్టి పూర్తి స్థాయిలో దెబ్బతిన్న రోడ్డు ఏర్పాటు చేసేందుకు అవసరమైన నివేదికలను ప్రభుత్వానికి పంపామని తెలిపారు. తారురోడ్డు కోతకు గురై దెబ్బతినడంతో వాహనదారులు రాత్రి సమయాల్లో ఇబ్బంది పడుతున్నారు. అధికారులు తగు చర్యలు తీసుకుని దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి.

## ప్రోటెం స్పీకర్ ఎంపికలో నిబంధనలు బేఖాతర్

- **పార్లమెంట్ ముందు ఇండియాకూటమి సభ్యుల నిరసన**

న్యూఢిల్లీ,జూన్ 24 ( (అక్షరంన్యూస్)

పార్లమెంట్ ఆవరణలో ఇండియా కూటమి ఎంపీలు నిరసకు దిగారు . పార్లమెంట్ పాతభవనం నుంచి కొత్త భవనం వరకు ర్యాలీ తీశారు. ప్రొటెం స్పీకర్ ఎంపిక విషయంలో రూల్స్ పాటించలేదంటూ అభ్యంతరం తెలిపారు. రాజ్యాంగం కాపీలను చేతుల పట్టుకుని గాంధీ విగ్రహం దగ్గర కాసేపు నిరసన చేపట్టారు. సోనియా గాంధీ,రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే కూడా పాల్గొన్నారు. మోదీ రాజ్యాంగానికి విలువ ఇవ్వడం లేదంటూ నినాదాలు చేశారు. రాజ్యాంగ విరుద్ధంగా మోదీ పాలన సాగిస్తున్నారంటూ్గ ÷ర్ అయ్యారు. అనంతరం రాహుల్ సహా కూటమి సభ్యులు లోక్ సభలోకి వెళ్లారు. మోదీ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నించారని. .అందుకే ఇవాళ అన్ని పార్టీల నేతలు ఏకమై నిరసనలు తెలుపుతున్నామని మల్లికార్జున ఖర్గే అన్నారు. మోడీ రాజ్యాంగం ప్రకారం ముందుకు సాగాలన్నారు. ఇంకెంత కాలం మోదీ పదే పదే ఎమ్జ్గ÷న్సీ గురించి మాట్లాడి పబ్బం గడుపుకుంటారని ప్రశ్నించారు. ఇప్పటికే వంద సార్లు ఎమర్జెన్సీ గురించి మాట్లాడారని అన్నారు.

## పార్లమెంట్‌కు సైకిల్‌పై చేరుకున్న అప్పలనాయుడు

- **విజయనగరం నుంచి తొలిసారిగా ఎంపిగా ఎన్నిక**

న్యూఢిల్లీ,జూన్ 24 ( (అక్షరంన్యూస్)

పార్లమెంట్ సమావేశాల తొలి రోజు ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు పార్లమెంట్‌కు సైకిల్‌పై చేరుకున్నారు. లోక్‌సభలో తొలిసారి అప్పలనాయుడు అడుగుపెట్టారు. ఢిల్లీలో తన అతిథి గృహం నుంచి సైకిల్‌పై పార్లమెంట్‌కు చేరుకున్నారు. సైకిల్ గుర్తుపై ఎంపీగా గెలిచిన విజయనగరం ఎంపీ మొదటి రోజు పార్లమెంట్‌లో అడుగు పెడుతున్న వేళ ఇలా సైకిల్‌పై చేరుకున్నారు. కలిశెట్టి అప్పలనాయుడు 15 లక్షల 68 వేల ఓటర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయినా ఓ సాధారణ వ్యక్తిలా ఇలా సైకిల్‌పై లోక్‌సభకు చేరుకున్నారు. విజయనగరం పార్లమెంటు నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా కలిశెట్టి అప్పలనాయుడు భారీ మెజార్టీతో విజయం సాధించారు. సమీప వైసీపీ అభ్యర్థిపై 2 లక్షల 29 వేల ఓట్ల తేడాతో గెలుపొందారు.

## సింగరేణి రక్షణకు కిషన్ రెడ్డి చొరవ చూపాలి

- **లేదంటే పరిరక్షణకు ఉద్యమిస్తాం: కోదండరామ్**

హైదరాబాద్,జూన్24(అక్షరంన్యూస్)



ఇందిరా గాంధీ బొగ్గు తవ్వకాలను జాతీయం చేసిందని టీజేఎస్ అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. సింగరేణి ఎంతో సమర్థవంతంగా బొగ్గు తవ్వకాలు చేస్తోందని అన్నారు. వేలం వేయడం కంటే సింగరేణి నుంచి ఆదాయం ఎక్కువగా వస్తుందని చెప్పారు. సింగరేణి ఉత్తర తెలంగాణకు గుండెకాయ లాంటిదన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని టీజేఎస్ పార్టీ ఆఫీసులో ఆయన మీడియాతో మాట్లాడుతూ...సింగరేణి పరిధిలో ప్రజలు ఆర్థికంగా ఎదిగారని, సామాజికమార్పుకు కారణం అయ్యిందని చెప్పారు. ఖచ్చితంగా వేలం వేయాలని సుప్రీంకోర్టు చెప్పలేదన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సింగరేణికి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గనులు సింగరేణికి ఇవ్వకపోతే పదేళ్లలో సంస్థ తీవ్రంగా నష్టపోతుందని చెప్పారు. శ్రావణపల్లి గని తవ్వే ప్రాంతం అటవీ భాగం ఎక్కువగా ఉందని అన్నారు. ఇక్కడ బొగ్గు తవ్వితే గ్రామాల్లో చిచ్చు పెట్టినట్టేనని చెప్పారు. కిషన్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేస్తామని తెలిపారు. కేంద్రం వినకపోతే సింగరేణి పరిరక్షణ కోసం ఉద్యమానికి సిద్ధమవుతామని వార్నింగ్ ఇచ్చారు. గతంలో సింగరేణి పరిరక్షణ కోసం ప్రొఫెసర్ జయశంకర్ లాగా పోరాటం చేస్తామన్నారు. ప్రైవేటు వారికి గనుల కేటాయింపుతో స్థానికులు ఉపాధి అవకాశాలు కోల్పోతారని కోదండరాం పేర్కొన్నారు.

## వలంటీర్ల వ్యవస్థపై లోతుగా అధ్యయనం

- **పెన్షన్ల పంపిణీకి వారిని దూరం పెట్టిన ప్రభుత్వం**

అమరావతి,జూన్24( (అక్షరంన్యూస్)

ఏపీలో వాలంటీర్లను ఎలా వినియోగించుకోవాలన్న అంశంపై ప్రభుత్వం సమాలోచనలు చేస్తోంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామి మేరకు.. వాలంటీర్ వ్యవస్థ కొనసాగించే అవకాశాలు ఉన్నా.. వారికి విధి విధానాలు ఏంటి అంశంపై ఇంకా క్లారిటీ రాలేదు. సోమవారం జరిగిన తొలి కేబినెట్ భేటీలో ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. పెన్షన్ల పంపిణీకి వాలంటీర్లను దూరం ఉంచాలని నిర్ణయించారు. సచివాలయ ఉద్యోగుల ద్వారా పెన్షన్ల పంపిణీ చేయాలని ప్రభుత్వం అధికారులకు సూచించింది. ఒకటవ తేదీన సచివాలయ ఉద్యోగులతో పెన్షన్లు డోర్ డెలివరీ చేయనుంది ప్రభుత్వం.

వాలంటీర్లను ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై ప్రభుత్వం ఆలోచన చేస్తోందని కేబినెట్ మీటింగ్ అనంతరం మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఇక ఏపీ కేబినెట్ భేటీలో పింఛన్ల పెంపునకు ఆమోదం తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పేరిట అందించే సామాజిక పింఛన్ల మొత్తాన్ని నెలకు రూ.3000 నుంచి రూ.4000 పెంచే ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పెంచిన పింఛన్ మొత్తాన్ని సచివాలయ సిబ్బంది.. లబ్దిదారులకు ఇళ్ల వద్దకు వెళ్లి అందజేయనున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామి మేరకు ఏప్రిల్ నెల నుంచి పెంచిన పింఛన్ కూడా ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో ఈ మూడు నెలలు.. నెలకు వెయ్యి చొప్పున 3 వేలు బకాయిలతో కలిపి మొత్తం రూ.7000లను అందజేయనున్నారు.

## మంత్రి దామోదరతో జూడాల చర్చలు

**● అసంపూర్తిగా ముగింపు...సమ్మె కొనసాగింపు**

హైదరాబాద్,జూన్24 (అక్షరంన్యూస్)

తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ జూనియర్ డాక్టర్లు జూడాలు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సోమవారం వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహంతో జూడాలు చర్చలు జరిపారు. అయితే, ఈ చర్చలు అసంపూర్తిగా ముగిశాయని జూడాలు వెల్లడించారు. కొన్ని అంశాలపై మంత్రి సానుకూలంగా స్పందించారని, మరికొన్ని అంశాలపై మరోసారి చర్చించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆయా అంశాలపై ప్రతిపాదనలను మంత్రి ఉన్నతాధికారులకు పంపించినట్లు జూడాలు తెలిపారు. వైద్యుల భద్రత గురించి మంత్రి ఆలోచిస్తామన్నారని, స్టైఫండ్‌కు గ్రీన్‌ఛానల్‌పై మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పినట్లు జూడాలు తెలిపారు. సమ్మె కొనసాగింపుపై రాష్ట్రస్థాయి జూడాలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని, అప్పటి వరకు సమ్మె యథాతథంగా కొనసాగిస్తామని చెప్పారు. గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి ప్రతినెలా స్టైపెండ్ చెల్లింపు, సూపర్ స్పెషాలిటీ సీనియర్ రెసిడెంట్‌లకు రూ.1.25 లక్షల గౌరవ వేతనం, వైద్యకళాశాలలో పెంచిన 15 శాతం సీట్లలో ఏపీ విద్యార్థులకు అవకాశం ఇవ్వకూడదని, వైద్యులపై దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలనే పలు డిమాండ్లతో జూడాలు సమ్మె చేస్తున్నారు.ఈ సమావేశంలో జూడాలు పలు డిమాండ్లను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కొన్ని అంశాలపై మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. మరి కొన్ని అంశాలపై మరోమారు చర్చించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆయా అంశాలపై ప్రపోజల్స్ ఉన్నతాధికారులకు పంపిచినట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతానికి సమ్మె యధాతథంగా కొనసాగిస్తామని జూడాలు తెలిపారు.

## కలెక్టరేట్ భవనం ఎక్కి యువకుడి ఆత్మహత్యాయత్నం

జనగామ,జూన్ 24 ( (అక్షరంన్యూస్)

జనగామ పట్టణంలోని కలెక్టరేట్‌లో సోమవారం ఉదయం ఉద్రిక్తత చోటు చేసుకుంది. పసరమట్ల గ్రామానికి చెందిన నిమ్మల నర్సింగరావు అనే యువకుడు ఆత్మహత్యాయత్నం చేశాడు. కలెక్టరేట్ భవనం ఎక్కి పురుగుల మందు తాగి సూసైడ్ అటెంప్ట్ చేశాడు. తాను బతికి ఉండగానే చనిపోయానంటూ తన భూమిని అధికారులు ఇతరులకు పట్టా చేశారని ఆవేదన వ్యక్తం చేస్తూ పురుగుల మందు సేవించాడు. పరిస్థితి విషమంగా ఉండడంతో పోలీసులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. గతంలో కూడా నర్సింగరావు పలుమార్లు కలెక్టరేట్ దగ్గర నిరసన తెలిపాడు. తన ఆవేదనను అధికారులు పట్టించుకోకపోవడంతో విసుగెత్తి ఇవాళ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. పూర్తి సమాచారం అందవలసి ఉంది

## ఢిల్లీలో సిఎం రేవంత్ రెడ్డి

**● కాంగ్రెస్ అగ్రనేతలో చర్చ కోసం ఎదురుచూపు**
**● సిఎం వెంట మంత్రులు కోమటిరెడ్డి, సీతక్క**
**● మంత్రివర్గ విసతరణ, పిసిసి చీఫ్ మార్పుపై ఊహాగానాలు**



న్యూఢిల్లీ,జూన్ 24 (అక్షరంన్యూస్)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఉన్నారు. ఆయన వెంట మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క ఉన్నారు. వీరితో వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ జత కలిశారు. ఆయన సోమవారం ఢిల్లీ వెళ్ళారని సమాచారం. ముఖ్యనేతలంతా ఢిల్లీలో ఉండటం ప్రాధాన్యం సంతరించుకుంది. త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని, అలాగే పిసిసి చీఫ్‌ను మారుస్తారని అంటున్నారు. కొందరు ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వారికి ఏమైనా పదవులు కట్టబెడతారా అన్నది కూడా ఆసక్తిగా మారింది. ఆ అంశంపై ఢిల్లీ పెద్దలతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించే అవకాశం ఉంది. మంత్రి పదవి కోసం ఆశవాహులు చాలా మంది ఉన్నారు. ఇటీవల పార్టీలో చేరిన పోచారం శ్రీనివాస రెడ్డికి బెర్త్ ఖాయం అనే వార్తలు వినిపిస్తున్నాయి. సామాజిక సమీకరణాల ఆధారంగా ఎంపిక చేసే అవకాశం ఉంది. మంత్రివర్గ విస్తరణ, పార్టీలో చేరికల గురించి హైకమాండ్‌తో సీఎం రేవంత్ కాంగ్రెస్ అగ్రనేతలతోచర్చిస్తారు. ఇటీవలే పోచారం శ్రీనివాస రెడ్డి, తర్వాత జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేరారు. 20 మంది వరకు పార్టీలో చేరతారని కాంగ్రెస్ నేత దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకుంది. దీంతోపాటు రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ పదవి ఈ నెల 27వ తేదీతో ముగియనుంది. కొత్త పీసీసీ చీఫ్ నియమించాల్సి ఉంది. సీఎం పదవితోపాటు పీసీసీ చీఫ్ పదవి ఒకరికే ఇవ్వరు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రేవంత్.. పీసీసీ చీఫ్‌గా ఇన్నాళ్లూ కొనసాగారు. మరొకరికి పీసీసీ చీఫ్ పదవి ఇచ్చే ఛాన్స్ ఉంది. ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి పలువురు కేంద్రమంత్రులను కలిసే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి కార్యాలయం కేంద్రమంత్రులను సమయం కోరిందని తెలిసింది. విభజన హామీల అమలు, ఇతర అంశాల గురించి కేంద్రమంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్ చర్చించే అవకాశం ఉంది.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు

**సుప్రీంను ఆశ్రయించే యోచనలో బిఆర్ఎస్**

హైదరాబాద్,జూన్ 24 (అక్షరంన్యూస్)

ప్రజల తీర్పుకు వ్యతిరేకంగా తమ పార్టీ వీడి కాంగ్రెస్‌లో చేరుతున్న ఎమ్మెల్యేల అనర్హత విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఎమ్మెల్యేలు నిబంధనలు విరుద్ధంగా పార్టీ మారడంపై న్యాయ నిపుణులతో చర్చిస్తున్నారు. ఈ క్రమంలో సుప్రీంలో సవాల్ చేయాలని బిఆర్ఎస్ నిర్ణయించింది. పార్టీ ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాసరెడ్డి, సంజయ్ కుమార్ తదితరులు పార్టీని వీడారు. ఈ క్రమంలో వీరిపై అనర్హత వేటు వేయించేందుకు సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు న్యాయ నిపుణులతో చర్చించింది. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పు ప్రకారం మూడు నెలల్లో అనర్హత పిటిషన్ పైన స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గులాబీ పార్టీ చెబుతోంది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులోని పేరా నెంబర్ 30, 33 ప్రకారం హైకోర్టు వెంటనే నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని అంటోంది. ఈనెల 27న హైకోర్టులో దానం నాగేందర్ అనర్హత అంశంపై విచారణ జరిగింది. ప్రస్తుతం దానం నాగేందర్‌తో పాటు పార్టీ మారిన ఎమ్మెల్యేల పైన ఒకేసారి సుప్రీంకోర్టుకు బీఆర్ఎస్ వెళ్లనుంది.

# అలకబూనిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**● పార్టీలో ఎమ్మెల్యే సంజయ్ చేరికపై కినుక**
**● కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తాడన్న ప్రచారం**
**● తొందరపాటు నిర్ణయిం వద్దని ఆది శ్రీనివాస్ బుజ్జగింపు**
**● బిజెపిలో చేరుతాడంటూ ప్రచారం**

జగిత్యాల,జూన్24((అక్షరంన్యూస్)

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కాంగ్రెస్‌లో చేరిక ఆ పార్టీలో చిచ్చురేపింది. ఎమ్మెల్సీ పదవికి కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి రాజీనామా చేసే యోచనలో ఉన్నారు. ఈ విషయంపై తన అనుచరులు, పార్టీ శ్రేణులతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. తనకు తెలియచేయకుండా సంజయ్‌ను పార్టీలో చేర్చుకోవడంపై మండిపడ్డారు. భారాసకు చెందిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. తనకు సమాచారం లేకుండా ఆయన్ను పార్టీలో చేర్చుకోవడంపై జీవన్‌రెడ్డి తీవ్ర మనస్తాపం చెందారు. ఈ క్రమంలో ఆయన తన అనుచరులతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించినట్లు సమాచారం. జగిత్యాల నియోజకవర్గంలో 2014 నుంచి మూడు పర్యాయాలు సంజయ్, జీవన్‌రెడ్డి ప్రత్యర్థులుగా కొనసాగుతున్నారు. 2023 ఎన్నికల్లోనూ వీరిద్దరే పోటీపడ్డారు. ఈ నేపథ్యంలో తనకు తెలియకుండా సంజయ్‌ను కాంగ్రెస్‌లో చేర్చుకోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఆయన్ను బుజ్జగించేందుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ నేతలు జీవన్‌రెడ్డి ఇంటికి వెళ్లారు. ఎలాంటి తొందరపాటు నిర్ణయం తీసుకోవద్దని వారు కోరినట్లు సమాచారం. 40 ఏళ్లు గౌరవప్రదంగా రాజకీయాలు చేశానని.. పార్టీకి రాజీనామా చేసి వ్యవసాయం చేసుకుంటానని సన్నిహితుల వద్ద జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించినట్లు తెలిసింది. పార్టీ అధినాయకత్వంపై అలకబూనినట్లు సమాచారం. ఈ క్రమంలో తన అనుచరుల ఫోన్ ఎత్తకుండా ఆయన అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అయితే జీవన్ రెడ్డిని కరీంనగర్, మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీలు బండి సంజయ్, ఈటల రాజేందర్ కలుస్తారని వార్తలు షికారు చేస్తున్నాయి. జీవన్ రెడ్డిని భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానించే అవకాశం ఉందని జోరుగా చర్చలు కొనసాగుతున్నాయి. ఈ వార్తలపై జీవన్ రెడ్డి ఇప్పటి వరకు స్పందించలేదు.



సంజయ్ చేరికపై పార్టీ అధిష్ఠానం కనీసం తనకు సమాచారం ఇవ్వకపోవడంతో జీవన్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కాగా, సంజయ్ చేరికపై కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహంగా ఉన్నారు. దీంతో సోమవారం ఉదయం నుంచే జీవన్‌రెడ్డి ఇంటికి పార్టీ నాయకులు భారీ సంఖ్యలో చేరుకుంటున్నారు. అయితే ఈ విషయమై పార్టీ అధిష్ఠానం ఆయనతో మాట్లాడుతున్నట్లు సమాచారం. పార్టీ ఫిరాయింపులపై జీవన్‌రెడ్డి వ్యాఖ్యలు చేసిన మరుసటి రోజే తన నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేని కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో 65 మంది ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ ప్రభుత్వం సుస్థిరంగా ఉన్నదని, ఇతర పార్టీల నాయకులను చేర్చుకోవాల్సిన అవసరం ఉందని తాను భావించడం లేదని తెలిపారు. ఇలాంటి వాటిని తాను వ్యక్తిగతంగా ప్రోత్సహించనని స్పష్టంచేశారు. అయితే ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దీంతో జగిత్యాల రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. 2014లో జీవన్‌రెడ్డి చేతిలో ఓడిపోయిన సంజయ్.. ఆ తర్వాత జరిగిన 2018, 2023 ఎన్నికల్లో ఆయనపై విజయం సాధించారు.

# తెలంగాణలో భారీగా ఐఎఎస్‌ల బదిలీ







**● జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలి నియామకం**

**● విద్యుత్ శాఖ కమిషనర్‌గా రొనాల్డ్ రోస్**

హైదరాబాద్,జూన్ 24(అక్షరంన్యూస్)

తెలంగాణలో భారీగా ఐఎఎస్‌ల బదిలీలు జరిగాయి. 44 మంది ఐఎఎస్‌లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జీఏడీ ముఖ్య కార్యదర్శిగా సుదర్శన్‌రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలిని నియమించింది. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. పశుసంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శిగా సవ్యసాచి ఘోష్, కార్మిక ఉపాధి శిక్షణ శాఖ ముఖ్య కార్యదర్శిగా సంజయ్ కుమార్, యువజన సర్వీసులు, పర్యాటక, క్రీడల శాఖ ముఖ్య కార్యదర్శిగా వాణీప్రసాద్‌ను ప్రభుత్వం నియమించింది.చేనేత, హస్తకళల ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్‌ను నియమించడంతో పాటు.. హ్యాండ్లూమ్స్, టీజీసీవో హ్యాండ్‌క్రాఫ్ట్స్ ఎండీగా ఆమెకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శిగా సందీప్ సుల్తానియాను నియమించారు. ఆయనకు ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శిగానూ అదనపు బాధ్యతలు అప్పగించారు. అటవీ, పర్యావరణ శాఖల ముఖ్య కార్యదర్శిగా అహ్మద్ నదీమ్‌ను నియమించడంతో పాటు టీపీటీఆర్ఐ డీజీగా ఆయనకు

అదనపు బాధ్యతలు ఇచ్చారు. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు ఆ స్థానంలో కొనసాగిన రొనాల్డ్ రోస్‌ను విద్యుత్ శాఖ కమిషనర్‌గా ట్రాన్స్‌ఫర్ చేశారు. ఆయనకు జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎండీగా అదనపు బాధ్యతలు కేటాయించారు. ఇక పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌గా ఉన్న శ్రీదేవసేనను కళాశాల, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్‌గా బదిలీ చేశారు. పశు సంవర్ధకశాఖ ముఖ్య కార్యదర్శిగా సవ్యసాచి ఘోష్, కార్మిక, ఉపాధి శిక్షణశాఖ ముఖ్య కార్యదర్శిగా సంజయ్ కుమార్, యువజన సర్వీసులు, పర్యాటక, క్రీడలశాఖ ముఖ్య కార్యదర్శిగా వాణిప్రసాద్, అటవీ, పర్యావరణశాఖల ముఖ్యకార్యదర్శిగా అహ్మద్ నదీమ్ నియమించారు. ఆయనకు టీపీటీఆర్ఐ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీగా ఉన్న రిజ్వీని వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖ ముఖ్యకార్యదర్శిగా బదిలీ చేశారు. జీఏడీ ముఖ్యకార్యదర్శిగా సుదర్శన్‌రెడ్డిని నియమించారు. దాసరి హరిచందనను రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శిగా, హెచ్ఎండీఏ కమిషనర్‌గా సర్ఫరాజ్ అహ్మద్‌ను నియమించారు.

# ఉమ్మడి జిల్లాలో నేతల చేరికలపై సర్వత్రా ఉత్కంఠ





**● అన్యూహ్యంగా పోచారం, సంజయ్‌లో చేరికలు**

**● సంజయ్ చేరికను జీర్ణించుకోలేకపోతున్న జీవన్ రెడ్డి**

నిజామాబాద్,జూన్ 24

:తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో వేగంగా మార్పులు జరుగుతున్నాయి. అనూహ్యంగా మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌లో చేరగా, తరవాత జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ రెండు కూడా ఊహించని ఘటనలు కావడంతోఉమ్మడి నిజామాబాద్‌లో అంతా ఆశ్చర్యానికి గురవుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. బాన్స్ వాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి చేరికతో నేతల క్యూ మొదలైంది. జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. అయితే తనకు తెలియకుండానే సంజయ్ కుమార్‌ను పార్టీలో ఎలా చేర్చుకుంటారని సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆగ్రహంతో ఉన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంటనే జీవన్ రెడ్డి ఇంట్లో ముఖ్య నేతలు సమావేశం అయ్యారు. పార్టీలో సంజయ్ కుమార్ చేరిక అంశం గురించి చర్చించారు.

సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని జీవన్ రెడ్డి వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. సీనియర్ అయిన తనకు తెలియకుండా ఎలా పార్టీలో చేర్చుకుంటారని జీవన్ రెడ్డి అంటున్నారు. తీవ్ర అసంతృప్తితో ఉన్న జీవన్ రెడ్డి సాయంత్రం హైదరాబాద్ వెళ్లి కాంగ్రెస పెద్దలను కలవాలని నిర్ణయించారు. తాటిపర్తి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత. గత ఎన్నికల్లో జగిత్యాల నుంచి ఓడిపోయారు. మొన్నటి ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపిగా పోటీ చేసి ఓడిపోయారు. జగిత్యాలలో మరో కాంగ్రెస్ నేతకు అవకాశం లేకుండా డాక్టర్ సంజయ్ వ్యూహాత్మకంగా పార్టీలో చేరారని అంటున్నారు. జీవన్ రెడ్డిఎమ్మెల్యేగా గెలివుంటే మంత్రివర్గంలో తప్పకుండా చోటు లభించేది. జగిత్యాల నియోజకవర్గంలో జీవన్ రెడ్డికి మంచి పేరు ఉంది. వైఎస్ హయాంలో రోడ్లు భవనాల శాఖ మంత్రిగా జీవన్ రెడ్డి పనిచేశారు. ఎమ్మెల్యేగా ఓడినా, కాంగ్రెస్ నిజామాబాద్ ఎంపిగా నిలబెట్టింది. అయినా గెలవలేక పోయారు. దీంతో జగిత్యాలలో కొంత ఆయనకు మైనస్ అయిందని భావిస్తున్నారు. అయితే పోచారం మాత్రం తన తనయుడి రాజకీయ భవిష్యత్ కోసం పార్టీ మారారని చర్చించుకుంటున్నారు.

## ప్రభుత్వ స్థలాన్ని గిరిజనులకు కేటాయించాలి

**- సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతి**



**ములుగు జిల్లా. నూగురు వెంకటాపురం:** ప్రభుత్వ భూమిలో పాకలు వేసుకున్న అర్హులైన నిరుపేద గిరిజనులకు ఇంటి స్థలాలు కేటాయిం చాలని కోరుతూ సీపీఐ(ఎం)పార్టీ ఆధ్వర్యంలో సోమవారం బోదాపురం ఆదివాసీలు తహ శీల్దార్ వీరభద్రప్రసాద్ కు వినతి పత్రాన్ని అంద జేశారు.ప్రభుత్వ భూమిని నిరుపేదలకు కేటా యించాలని పలుమార్లు అధికారులకు ఆది వాసీలు వినతిపత్రం అందజేసినా అధికారులు స్పందించ లేదన్నారు.అందుకే ఇంటి స్థలం కోసం ప్రభుత్వ స్థలంలో ఆదివాసీలు పాకలు వేశారని సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గ్యానం వాసు,మండల కార్యదర్శి కుమ్మరి శీను తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు.ఆదివాసీలు నివాసం ఉంటున్న స్థలం ఆదివాసీలకు కేటా యింపు చేసేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయ కులు పండా శ్రీను,పర్శిక కృష్ణ బొదాపురం ఆది వాసీలు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి కృష్ణానగర్‌లో ఉచిత ధ్యాన ఆత్మజ్ఞాన శిక్షణ శిబిరం ప్రారంభం



**జ్యోతి నగర్ జూన్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్ టి పి స కృష్ణ నగర్ లో తటవర్తి వీరా రాఘవ రావు దంపతుల మార్గ దర్శనం లో రమ దేవి మాస్టర్ నిర్వహిస్తున్న మూడు రోజుల ఉచిత ద్యాన ఆత్మ జ్ఞాన శిక్షణ శిబిరం సోమవారం ప్రారంభమైంది. ఈ శిబిరానికి రవిశంకర్ రెడ్డి, ,జానా భాయ్ మాస్టర్, సింధూర హాజరై ద్యానం వలన మానసిక ప్రశాంతత తో పాటు శరీరక ఆరోగ్యం ఆయుష్ పెరుగుత%శీ%దుని జీవుడే దేవుడని దేహమే దేవాలయం అని అన్నారు. అలాంటి దేవాలయం లో జీవులని చంపి కడుపు లో వేయరాదని మానవుని కడుపు ఏమి స్మశానం కాదని ఆలాగే మాంసం తింటే 72 గంటలు సమయం పడుతుందని శాకాహారం తింటే 4 గంటల సమయం పడుతుందని మానవుని ఆహారం శాకాహారం మే కాని మాంసాహారం కాదని మానవుడు అందుకే ప్రతి ఒక్కరు మాంసం మానివేయాలని బోదించారు. ద్యాన చేస్తే మనిషి లోని 72 వేల నాడులు శుద్ధి అవుతాయని సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని నిత్యం ద్యానం చేయాలని వివరించారు ఈ శిక్షణ తరగతి లో ద్యాన సాదకులు, రమాదేవి, ఎన్ మాధవి, మంజుల,వనిత,రమా శ్రీదేవి, శకుంతల,రాజమ్మ ,పద్మ ,మహేశ్వరి మీనాక్షి విమల,వసంత,తది తరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెలంగాణ రైతాంగం వ్యతిరేకిస్తుంది

**- దళిత సామాజిక వర్గాన్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**
**- అంబేద్కర్ సభలో మైక్ తీసుకుని అవమానిస్తారా..?**
**- హనుమకొండ జడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్ కుమార్**



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 24 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మాణిక్యపూర్ లో ఆదివారం జరిగిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభలో మైక్ తీసుకుని అవమానిస్తారా..? అని దళితుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించడం నేరమా అని హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ మారపల్లి సుధీర్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని ముల్కనూరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ అభయ హస్తం పేరిట రూ.12 లక్షలు ఇస్తానని చెప్పి దళిత సామాజిక వర్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. మంత్రి స్థాయిలో ఉండి అంబేద్కర్ సభలో తనను అవమానించడం పట్ల మండిపడ్డారు. దళితుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించానే తప్ప, రాజకీయాలు మాట్లాడలేదని హితవు పలికారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గతంలో ఎంపీగా ఉన్నప్పటి నుండి దళిత సామాజిక వర్గానికి చేసింది ఏమీ లేదని ఆరోపించారు. ఓటుకు నోటు కేసులో దోషిగా ఉన్న రేవంత్ రెడ్డి, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండటం మన దౌర్భాగ్యం అని విమర్శించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమాలు చేసి, రాజీనామాలు చేసి, రాష్ట్రాన్ని సాధించుకున్నామని, తెలంగాణ ప్రజలకు అన్యాయం చేస్తే ఊరుకోమని అన్నారు. 6 గ్యారంటీల అమలు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతుందని, మహిళలకు టీజీఆర్టిసి లో ఉచిత ప్రయాణం తప్ప, ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకే ఉన్నామని, 6 గ్యారంటీలు అమలు చేసే వరకు విడిచి పెట్టేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు మండల సురేందర్, అప్పని బిక్షపతి, మాడుగుల అశోక్, ఎదులాపురం సదానందం, కనకం నరేష్, బి ఆర్ ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోపనపల్లి తండా పెద్ద చెరువును పరిశీలించిన డిప్యూటీ కమీషనర్ రజినీకాంత్ రెడ్డి



**శేరిలింగంపల్లి జూన్ 24 అక్షరం ప్రతినిధి :** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి తండా లో గల పెద్ద చెరువులోకి చేరిన కాలుష్యం కారణంగా చేపలు చనిపోయాయి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి డిప్యూటీ కమీషనర్ రజినీకాంత్ రెడ్డి దృష్టికి తీసుకొని రాగా చెరువుని సందర్శించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామం నుంచి వెలువడే కలుషిత నీరు నేరుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా చెరువులోకి విడిచారని, దీంతో చేపలు మృతి చెందాయని అన్నారు. కలుషిత నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని వాపోయారు. దీనిపై డిప్యూటీ కమీషనర్ రజినీకాంత్ రెడ్డి స్పందిస్తూ గ్రామం నుంచి వెలువడే కలుషిత నీరు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా చెరువులోకి వచ్చే మురుగు నీటి నిర్మూలనకు శాశ్వత పరిష్కారినికి తగిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని అన్నారు. మత్స్యకారులకు న్యాయం జరిగేలా చూస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి , సీనియర్ నాయకులు, నర్సింగ్ నాయక్, శేఖర్, రంగస్వామి, రంగస్వామి, మహేష్ ,నగేష్, విక్రమ్, టింకు,గోవర్ధన్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి





**- సిఎం కార్యాలయం నుంచి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి...**
**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్...**

**మహబూబాబాద్/గార్ల /జూన్ 24/అక్షరం న్యూస్:** గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం రోజున ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ లు పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జిల్లా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

గ్రీవెన్స్ లో (173 ) దరఖాస్తులు వివిధ సమస్యల పైన వచ్చాయి. వచ్చిన దరఖాస్తులలో పెన్షన్,ధరణి,తదితర సంబంధిత సమస్యల పైన దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

వచ్చిన దరఖాస్తులు పరిశీలించి అర్హత మేరకు సమస్యలు పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండర్స్ చేసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ లో సీఈఓ నర్మద,డి డబ్ల్యూ ఓ వర లక్ష్మి, సంబంధిత జిల్లా అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట వేదికగా పురుడు పోసుకున్న మరో తెలంగాణ ఉద్యమ సంస్థ





**- మానుకోట రాళ్ల సాక్షిగా , మరో ఉద్యమ సంస్థ పోరాటానికి శ్రీకారం...**

**మహబూబాబాద్ /గార్ల /జూన్ 24/అక్షరం న్యూస్:** మానుకోట వేదికగా తెలంగాణ నవ నిర్మాణ సభ పేరుతో నూతన ఉద్యమ సంస్థ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంస్థకు కన్వీనర్ గా కొమురి వెంకన్న , కో కన్వీనర్ గా కల్తీ వీరస్వామి, తోపాటు మరో 9 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ ఉద్యమ నేత దోలి సత్యనారాయణ మాట్లాడుతూ, ఆరు దశాబ్దాల కాలంగా తెలంగాణ ఉద్యమం అనంతరం సాధించిన భౌగోళిక తెలంగాణలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. నిధులు నీళ్ల నియామకాలే ప్రధాన లక్ష్యంగా తెలంగాణ సాధన కోసం వేలమంది బలిదానం చేశారన్నారు. తెలంగాణ సాధించిన తర్వాత ఎక్కడ వేసిన గొంగడి అక్కడ నే చందంగా మారిందన్నారు. ఏ లక్ష్యంతో నైతే తెలంగాణ ఉద్యమం ఆరంభమైందో తెలంగాణ సాధించిన తర్వాత ఆ లక్ష్యాలు ఏవి నెరవేరలేదని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు రాజకీయంలో భాగస్వామ్యం ఉండాలన్న , ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నా, సామాజిక తెలంగాణ సాధించడమే ప్రధాన లక్ష్యంగా తెలంగాణ నవ నిర్మాణ సభ ఆవిర్భవించింది అన్నారు. తెలంగాణ నవనిర్మాణ సభ కన్వీనర్ కొమిరే సాకి మాట్లాడుతూ, ప్రజలు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కలలు నెరవేరకపోగా తెలంగాణ అస్తిత్వం మరింత దిగజారిపోయిందని అన్నారు. ప్రజల ఆకాంక్ష అయిన నిధులు నియామకాలు పగటి కలలుగానే మిగిలిపోయాయి అన్నారు.పదేళ్ల తెలంగాణ దొరల తెలంగాణ, దొరల పాలనలో ఎస్సీ, ఎస్టీ,బీసీలు సంక్షేమ పథకాలపై ఆధారపడి బతుకు జీవుడా అంటూ జీవనం కొనసాగిస్తున్నారు అన్నారు. పెనం నుండి పొయ్యిలో పడ్డ సందంగా ఉన్న తెలంగాణ ప్రజల స్థితిగతులు మారాలంటే మరో తెలంగాణ ఉద్యమానికి పునాదులు వేయవలసిన ఆవశ్యకత ఉందని, లేదంటే తెలంగాణ ప్రజలు దిగజారిపోయి బతకవలసిన పరిస్థితి ఉంటుందని తెలిపారు. ఇప్పటికైనా ఎస్సీ, ఎస్టీ,బీసీలు, అణగారిన వర్గాలు ఒక్కతాటిపై పోరాడి రాజ్యాధికారమే లక్ష్యంగా, సామాజిక న్యాయం కోసం సమర శంఖం పూరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో, జెమిని సాంస్కృతిక వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఎల్ వెంకన్న, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీశైలం, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వ జంపాల, కమిటీ సభ్యులు వసంతరావు, ఈర్ల సాగర్, జగన్మోహన్, కవిత తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- రైతు రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యం...**
**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు...**



**మహబూబాబాద్/కేసముద్రం/జూన్24/అక్షరం న్యూస్:** రైతు రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యమని,రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు అన్నారు.సోమవారం నాడు కేసముద్రం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డిసిసి వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి,టీపీసీసీ సభ్యులు దస్రునాయక్ పాల్గొని మాట్లాడారు.. ఎన్నికల హామీలో భాగంగా రైతులకు ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందన్నారు.రెండు లక్షల వరకు వ్యవసాయ రుణాల మాఫీకి మంత్రివర్గం ఆమోదం తెలపడం హర్ష నియమన్నారు.సీఎం రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతిగా నిలుస్తూ వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు.రుణమాఫీతో రాష్ట్రంలో 46 లక్షల కుటుంబాలకు ప్రయోజనం జరుగుతుందన్నారు.రాష్ట్ర ఖజానాపై భారం పడుతున్నప్పటికీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తే సిద్దిపేట ఎమ్మెల్యే పదవికి తన్నీరు హరీష్ రావు రాజీనామా చేస్తానని ప్రకటించడం జరిగిందని రాజీనామాకు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేద ప్రజల కష్టాలను తీరుస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకునే విప్లవాత్మక నిర్ణయాలు దేశంలోనే ఆశ్చర్యాన్ని కలిగించే విధంగా ఉన్నాయని తెలిపారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రులకు, స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ కు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రావుల మురళి,మాజీ ఎంపీపీ కదిర సురేందర్,సిహెచ్ వసంతరావు,మాజీ సర్పంచ్ సాంబయ్య,మాజి ఉపసర్పంచ్ వెంకన్న,ఎండి అయుబ్ ఖాన్,తరాల సుధాకర్,అల్లం నిరంజన్,బాధవత్ సుమన్,ఎండి నవాజ్, కుమారస్వామి,బనిశెట్టి వెంకటేష్,బోడ విక్కి,రాంచందర్,సుందర్ వెంకన్న,ప్రభు,ఎండి నూరోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు న్యాయమైన భోజనాన్ని అందించాలి

**- జడ్పీటిసి వంగల తిరుపతి రెడ్డి**



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లాజూన్ 24 అక్షరం న్యూస్:** మండలంలోని మల్యాల ఆదర్శ పాఠశాలలను కాల్వ శ్రీరాంపూర్ మండల జడ్పీటిసి వంగల తిరుపతిరెడ్డి సోమవారం సందర్శించారు.మధ్యాహ్న భోజన పథకాన్ని, బాలికల వసతి గృహాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. మధ్యాహ్న భోజన పథకంలో కర్రీస్ బాగా ఉండటం లేదని కోడిగుడ్లు పెట్టడం లేదని విద్యార్థులు జెడ్పిటిసి దృష్టికి తీసుకురాగా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ప్రిన్సిపల్ శ్రీనివాస్ కు సూచించారు.ఈ సందర్భంగా జడ్పీటీసీ వంగల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి ప్రభుత్వం అన్ని హంగులతో ఏర్పాటుచేసి అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థులకు పుస్తకాలు మధ్యాహ్న భోజన పథకం దుస్తులు అందించడంతోపాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్య అందించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్న భోజనం సరిగా ఉండడంలోని తమ దృష్టికి వచ్చిందని, విద్యార్థులకు మెనూ ప్రకారం గుడ్లు అందించడం లేదని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు కోడిగుడ్లు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మండల కోఆప్షన్ సభ్యులు ఇబ్రహీం తదితరులు ఉన్నారు.

# గిరిజనులతో సమాన హక్కులు కల్పించాలి

**- ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.**
**- జేపీసీ నాయకులు జాడి ఈశ్వర్ నేతకాని.**



**ములుగు/నూగూరు వెంకటాపురం/జూన్,24/అక్షరం న్యూస్:** ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న నేతకాని కులస్తు లకు గిరిజను లతో సమాన హక్కులు కల్పించి.. నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘ వ్యవస్థాపకులు,జాడి ఈశ్వర్ సోమవారం ములుగులో నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అంద జేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో 20 లక్షలకు పైగా ఉన్న నేతకాని కులస్తులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని అన్నారు.ప్రభుత్వ సంక్షే మ ఫలాలు అందక, అభివృద్ధికి నోచుకోక,దారి ద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్నారని ఆవేదన చెందారు.ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు తోనే న్యాయం జరుగుతుందన్నారు.రాజులు,బ్రిటీష్ వారి కంటే ముందు నుండే ఏజెన్సీ ప్రాంతంలో మా పూర్వీకుల నుండి జీవనాన్ని కొనసాగిస్తూ వస్తున్నామన్నారు.మా బిడ్డలు చదువుకున్న ఏజెన్సీ చట్టాల వలన ఉద్యోగ అవకాశాలు రావడం లేదన్నారు.వ్యవసాయ సాగుకు భూమి లేక,ఉన్న అరకొర భూమికి హక్కు పత్రాలు అందడం లేదని అన్నారు.బ్రిటీష్ వారు నేతకాని కులస్తులను కొండ గిరిజనులుగా గుర్తించి నప్ప టికీ రాజ్యాంగం లో పొందుపరచక పోవడం వలన ఏజెన్సీ చట్టాలు వర్తించడం లేదని ఆవే దన వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో నివసి స్తున్న నేతకానీలకు గిరిజనులతో సమాన హక్కులు కల్పించేలా జీవో విడుదల చేసి అమలు చేయాలని కేంద్ర,రాష్ట్ర, ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.న్యాయం చేయని పక్షంలో అసెంబ్లీని ముట్ట డిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# టాస్క్ భవనం ఆధునీకరణ పనులు సకాలంలో పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**
**- టాస్క్ భవనం ఆధునీకరణ పనులలో నాణ్యతలో రాజీపడవద్దు**
**- టాస్క్ భవన ప్రాంగణంలో డయాస్ స్టేజీ ఏర్పాటు**
**- టాస్క్ భవనాన్ని ఆకస్మికంగా సందర్శించి భవన ఆధునీకరణ పనులు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ -24 అక్షరం న్యూస్:** టాస్క్ భవనం ఆధునీకరణ పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను సూచించారు.

సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణం లోని టాస్క్ భవనాన్ని ఆకస్మికంగా సందర్శించి టాస్క్ భవనం ఆధునీకరణ పనులను తనిఖీ చేశారు. పెద్దపల్లి టాస్క్ భవన ఆధునీకరణ పనులను ఆసాంతం పరిశీలించిన కలెక్టర్, పనులు వేగవంతంచేయాలని సూచించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి సౌకర్యవంతంగా, ఆకర్షణీయంగా టాస్క్ భవనం ఆధునీకరణ పనులు ఉండాలని, టాస్క్ భవనం ప్రాంగణంలో డయాస్ స్టేజి, విద్యార్థులు కూర్చునేందుకు వీలుగా కుర్చీలు గ్రానైట్ తో ఏర్పాటు చేయాలని, వీలైనంత త్వరగా భవన ఆధునీకరణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రస్తుతం కొనసాగుతున్న టాస్క్ సెంటర్ రూమ్ పనులను, పైప్ లైన్, పిఓపి పనులు, విద్యుత్ పనులను పరిశీలించిన కలెక్టర్ టాస్క్ ఆధునీకరణ పనులలో నాణ్యత అంశంలో ఎక్కడా రాజీపడవద్దని, నాణ్యతతో కూడిన పనులు సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట ఉమ్మడి కరీంనగర్ జిల్లా టాస్క్ మేనేజర్ గంగా ప్రసాద్, పి.ఆర్. - ఈ ఈ. గిరీష్ బాబు, పి.ఆర్. - డి. ఈ. శంకరయ్య, ఏపీఎం సంపత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేపు రాష్ట్ర వ్యాప్తంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్

**- విద్య బోధన పేరుతో వ్యాపార కేంద్రంగా మారినా ప్రైవేటు విద్యాసంస్థలు**
**- బండి రాజశేఖర్ ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్**



**పెద్దపల్లి టౌన్ జూన్ 23 అక్షరం న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జూన్ 26 బుధవారం రోజున రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల బంద్ కి పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారింది గాని పరిపాలన విధానం మారలేదు అని అన్నారు అలాగే అధికారం మారింది గానీ అధికారుల తీరు మారలేదని విద్యారంగం మీద ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి పట్టింపు లేకుండా పోయింది విద్యాసంస్థలు మొదలై సుమారుగా 10 రోజులు కావస్తున్న ప్రైవేట్ పాఠశాలలు అత్యధిక ఫీజులు వసూలు చేస్తూ అనుమతులు లేకున్నా విద్యాసంస్థలను చలామణి చేస్తున్నారని అలాగే ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా విచ్చలవిడిగా పుస్తకాలు అమ్ముతున్నప్పటికీ ఈ యొక్క అధికారులు మొద్దు నిద్ర విడాడం లేదని అన్నారు నేడు బ్రాండ్ల పేరుతోటి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అమ్ముతూ ఆ సిలబస్ కాకుండా వేరే పుస్తకాలను కొంటె మీకు విద్యను ఎవరు చెప్తారు అవి మా పాఠశాలలో చెల్లవు అంటూ బెదిరిస్తున్నారని అన్నారు యాజమాన్యాలు అలాగే నేడు విద్యాసంస్థలన్ని విద్యా కేంద్రాలుగా ఉండాల్సిన విషయం మరిచి వ్యాపార కేంద్రంగా మారిపోయాయి అలాగే నూతనంగా ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలకు పైగా కావస్తున్న ఈ యొక్క రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యారంగం గురించి మాట్లాడిన పాపాన పోలేదని అలాగే ఈ యొక్క రాష్ట్రంలో మద్యానికి మంత్రి ఉన్నాడు కానీ విద్యకు మంత్రి కరువైపోయారు కాబట్టి ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేసే విధంగా సరైన పద్ధతిలో నడిపే విధంగా స్పెషల్ కమిటీని వేసి ఉద్యానంగా పరిస్థితులలో చక్కదిద్దాలని అలాగే ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీలని అరికట్టాలని డిమాండ్ చేస్తుంది ప్రైవేట్ పాఠశాలల దోపిడీని విద్యాధికారులు అరికట్టకుంటే ఏబీవీపీ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉంది గత ప్రభుత్వాన్ని ఏ రకంగానైతే చెప్పినట్టుగా గద్దె దింపుదామని చెప్పామో అదే రకంగా ఈ ప్రభుత్వానికి కూడా బుద్ధి చెప్పే దిశగా ఏబీవీపీ ఉద్యమ కార్యచరణ ఉంటుందని వారు హెచ్చరించారు వారి యొక్క డిమాండ్స్ ప్రైవేటు కార్పొరేట్ ఇంటర్నేషనల్ పాఠశాలల్లో అక్రమంగా లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలి ఫీజు నియంత్రణ చట్టం వెంటనే అమలు చేయాలి నిభందనలకు వ్యతిరేకంగా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో బుక్స్, యూనిఫామ్స్ అమ్ముతున్న యాజమాన్యాల పైన కఠిన చర్యలు తీసుకోవాలి ప్రభుత్వ గుర్తింపు మరియు నిబంధనలను పాటించని ప్రైవేటు పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలి వెంటనే డిఈఓ యంఈఓ అధికారులను నియమించాలి ప్రభుత్వ పాఠశాలల్లో పెడుతున్న మధ్యాహ్నభోజనంలో జరుగుతున్న అవకతవకల పైన విచారణ జరిపి నాణ్యతలేని ఆహారాన్ని అందిస్తున్న అధికారుల పైన చర్యలు తీసుకోవాలి మరియు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి మెగా డీఎస్సీ ద్వారా 24 వెయిలకు పైగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు అన్ని భర్తీ చేయాలని కోరారు ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్ మరియు స్వ్యావెంజర్లను నియమించాలని విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలని అన్నారు కావున అన్ని పాఠశాలలు యాజమాన్యలు విద్యార్థులు తల్లిదండ్రులు బంద్ కి సహకరించి బంద్ ని విజయవంతం చేయగలరని కోరారు.

# అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు, విద్యుత్ సౌకర్యం కల్పించాలి




**- మానుకోటలో కథంతొక్కిన అంగన్వాడీలు...**
**- సమస్యల పరిష్కారం కై కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా**




**మహబూబాబాద్ /గార్ల /జూన్ 24/అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో ఏ ఐ టీ యు సి అనుబంధ సంఘం, అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమం చేపట్టారు. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని కోర్టు ముందు నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలి నిర్వహించి,అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి,కార్యాలయం లో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్, అంగన్వాడీల సంఘం జిల్లా అధ్యక్షురాలు బానోతు లలిత లు మాట్లాడుతూ, ఐసిడిఎస్ లో 1975 నుంచి గౌరవవేతనం పేరుతో అంగన్వాడి కేంద్రాల నిర్వహణ చేస్తున్నారని, చాలి చాలని తక్కువ వేతనం పొందుతూ కుటుంబ పోషణ భారంగా జీవితాలని వెళ్లదీస్తున్నా అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26 వేలు,హెల్పర్లకు రూ.21 వేలు ఇవ్వాలని,గత అనేక ఏళ్లుగా పోరాటం చేస్తున్నా గత ప్రభుత్వ హయాంలో 24 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా చేసిన సమ్మెలో భాగంగా అంగన్వాడీ టీచర్లకు రూ. 18 వేలు,హెల్పర్లకు 15 వేలు ఇస్తామని హామీ ఇచ్చారని, కాని నేరవెర్చలేదని అన్నారు. నేటి ప్రభుత్వం కూడా అధికారంలోకి రాగానే వేతనం పెంచుతామని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినా, ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చిన అంగన్వాడీలను పట్టించుకోవడం లేదన్నారు. రిటైర్మెంట్ అవుతున్న టీచర్లకు 2 లక్షలు హెల్పర్లకు,రూ. 1 లక్ష ఇస్తామని గత ప్రభుత్వం సమ్మె కాలంలో తెలియపరిచిన ప్రస్తుత ప్రభుత్వం టీచర్లకు రూ.1 లక్ష,హెల్పర్లకి 50 వేలు అని జిఓ ఇవ్వడం విడ్డూరమన్నారు. దీనివలన 40 ఏళ్లపాటు డిపార్ట్మెంట్ ను నమ్ముకొని పనిచేసిన అంగన్వాడీలకు తీవ్ర నష్టం జరుగుతుంది కాబట్టి జిఓ ని రద్దు పరచి సమ్మెకాలములో ఇచ్చిన హామీని అమలు పర్చాలని డిమాండ్ చేశారు. సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని, 26 వేలు వేతనం ఇవ్వాలని, అంగన్వాడీలకు టిఏ-డిఏలు అందించాలని,అంగన్వాడీ టీచర్లకు టాబ్స్ అందించలన్నారు. బిఎల్ఓ డ్యూటీలను రద్దు చేసి, పెండింగ్ లో ఉన్నా ఇంటి అద్దెలు, గ్యాస్ బిల్స్ తదితర బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు.

ఎంపిపిఎస్ పాఠశాలలో క్లబ్ అయినటువంటి అంగన్వాడి సెంటర్లను ప్రభుత్వ నిర్ణయాలకు విరుద్ధంగా ఏకపక్షంగా ఇష్టరీతిన బయటకు పంపించే చర్యలను మానుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు, టాయిలెట్స్, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించి,ఖాళీగా ఉన్నటువంటి టీచర్, ఆయా పోస్టులను భర్తీచేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో దశలవారుగా ఉద్యమాలకు పూనుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు నర్రా శ్రావణ్, పద్మ, శారద,బీరమ్మ జయమ్మ స్వప్న ,గీతా,రాణి, రాజమ్మ, రమాదేవి, వరిపల్లి వెంకన్న,వెలుగు శ్రావణ్, మంద శంకర్, పెరుగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం లబ్ధిదారుల ఆందోళన



**పెద్దపల్లి టౌన్ జూన్ 23 అక్షరం న్యూస్ :** గత ప్రభుత్వ హయాంలో డ్రా ద్వారా ఎంపిక చేసిన తమకు తక్షణమే డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని రామగుండం నియోజక వర్గానికి చెందిన లబ్దిదారులు సోమవారం పెద్దపల్లి కలక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. అప్పటి కలెక్టర్ ఆదేశాల మేరకు రామగుండం తహసీల్దార్ డబుల్ బెడ్ రూం ఇండ్లకోసం 660 మంది లబ్ధిదారులకు ఎంపిక చేశారని వాపోయారు అప్పటి నుండి ఇప్పటివరకు లబ్ధిదారులకు ఇండ్లు అప్పగించడంలో అధికారులు తాత్సారం చేస్తున్నారని మండిపడ్డారు ఎంపికైన లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్ రూంలు అప్పగించాలని డిమాండ్ చేస్తూ ప్రజావాణిలో కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు ఆందోళనలో సమ్మయ్య జమీర్ దేవేందర్ రాజేష్ గోపి మాధవి చాయ సుజాత అనురాధ పెద్దసంఖ్యలో లబ్దిదారులు పాల్గొన్నారు.

## కొత్త అండర్ గ్రౌండ్ మైన్స్ ఏర్పాటు చేయించి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి

**-సెంట్రల్ సీనియర్ వైస్- ప్రెసిడెంట్ ధర్మపురి**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 24 అక్షరం న్యూస్:** రాబోయే రోజుల్లో కొత్త అండర్ గ్రౌండ్స్ మైన్స్ కొత్త రిక్రూట్మెంట్ తో ఉద్యోగాలను పెంచి సింగరేణి భవిష్యత్ ఉండే విధంగా ఐఎన్టియుసి కృషి చేస్తుందని సెంట్రల్ సీనియర్ వైస్- ప్రెసిడెంట్ ధర్మపురి అన్నారు. సోమవారం ఆర్జి 3 లోని ఏ ఎల్ పి ఘనిలో ఎస్ సి ఎం ఎల్ యు- ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్, రాష్ట్ర మినిమం వేజ్ బోర్డు కమిటీ చైర్మన్ బి జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఉదయం 7 గంటలకు ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సెంట్రల్ సీనియర్ వైస్- ప్రెసిడెంట్ ధర్మపురి హాజరై మాట్లాడుతూ సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ - ఐఎన్టియుసి ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి తో, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి, రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు తో మరియు కోల్ బెల్ట్ ప్రాంత మంత్రులు, ఎమ్మెల్యే తో మా జనక్ ప్రసాద్ తో మేమంతా వెళ్లి మాట్లాడి ఇచ్చిన మాట ప్రకారం, కారుణ్య నియామకాల ద్వారా కంపెనీలో చేరబోతున్న వారసులు, కరోనా కారణంగా జైన్ కాలేకపోయారని బాధపడుతున్న వారికి గురించి, 35 నుండి 40 సంవత్సరాలు వయోపరిమితిని పెంచడం అది ఐ ఎన్ టి యు సి జన ప్రసాద్ వల్లనే జరిగిందని చెప్పినారు, సింగరేణి పరివాహ ప్రాంతాల్లో 134 సంవత్సరాల చరిత్రలో 1585 మిలియన్ టన్నుల బొగ్గు మాత్రమే తీయడం జరిగిందన్నారు, ఇంకా 1422 మిలియన్ టన్నుల బొగ్గు తీయవలసి ఉందన్నారు, రాబోయే ఐదు సంవత్సరాల్లో 8 అండర్ గ్రౌండ్ లు, 10 ఓపెన్ కాస్టు బొగ్గు లేక మూతపడతాయి అన్నారు, 2032 నాటికి వివిధ విభాగాల నుండి 42,000 ఉన్న ఉద్యోగుల సంఖ్య 20,000 వేలకు కి పడిపోయే అవకాశం ఉందన్నారు, ఐఎన్టియుసి పక్షాన సీఎంతో మాట్లాడి కొత్తగా అండర్ గ్రౌండ్ మైన్స్ ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు పెంచే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

-ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఏ ఎల్ పి లో 40 వేల లీటర్ల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి నోటు పెట్టిచి సాంక్షన్ చేయించడం జరిగిందని అది ఇప్పుడు నిర్మాణంలో ఉందని, అదేవిధంగా నూతనంగా మరుగుదొడ్లు కట్టించడానికి నోట్ పెట్టించి సాంక్షన్ తీసుకోవడం జరిగిందని అన్నారు. పన్నూరు క్రాస్ రోడ్ నుండి ఏ ల్ పీ మైన్ వరకు రోడ్డు వేయాలని నోట్ పెట్టించడం చేయడం జరిగిందని అన్నారు, మైన్ లో బురద ఉండడం వలన గంబుట్ల కొరకు నోట్ పెట్టిచ్చి సాంక్షన్ తీసుకోవడం జరిగిందని అన్నారు, ఐఎన్టియుసి మీకు ఏళ్ల వేల అందు బాటు లో ఉంటుందని అన్నారు, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేస్తే మైన్ కమిటీలో మాట్లాడి పరిష్కారం చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి మందల కొమురయ్య, బ్రాంచ్ కార్యదర్శి సాయి కృష్ణ, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరి కోలా అనిల్, అసిస్టెంట్ పిట్ సెక్రటరి ఎమ్ వెంకటేష్, ప్రచార కార్యదర్శులు హరికృష్ణ ఎండి జుబేర్ మైండ్ కమిటీ సేఫ్టీ కమిటీ సభ్యులు రంగయ్య రాయమల్లు నరేందర్, సంపత్, నారాయణ, శంకర్ మరియు నాయకులు పాల్గొన్నారు.

## నవధాన్యాలు పచ్చిరొట్ట ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన



**కరీంనగర్/సైదాపూర్,జూన్24(అక్షరం న్యూస్):** మండలంలోని రామచంద్రాపూర్ గ్రామంలో డబ్ల్యూ.డబ్ల్యూ.ఎఫ్ నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారి ఆధ్వర్యంలో గ్రామ రైతులతో కలిసి క్షేత్ర ప్రదర్శన చేసి,సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పియు మేనేజర్ సింధు మాట్లాడుతూ.. వేసవిలో పెసర, బబ్బెర,మినుములు, మొక్కజొన్న,గోధుమలు, రాగులు,సజ్జలు,జొన్నలు, శనగలు,పిల్లి పెసర పెసర, జీలుగు మొదలైన నవధాన్య మరియు పచ్చి రొట్టఎరువులు దుక్కిలో చల్లుకొని రెండు,మూడు నీటి తడులు ఇచ్చి 45 రోజుల వయసులో పూత దశలో వాటిని భూమిలో కలియదన్నాలనీ,దీనివల్ల భూమిలో సూక్ష్మ పోషకాల లోపం తగ్గి రైతులు ఏ పంటలు వేసుకున్న వాటిలో పోషక లోపాలు లేకుండా ఉంటాయనీ, పప్పు జాతి పంటల వేర్లలోని బోడిపల్లి వల్ల నత్రజని స్థిరీకరణ జరుతుందని, దీనివల్ల రైతులు నత్రజని వాడకం తగ్గి పెట్టుబడి కూడా తగ్గించుకోవచ్చని,నవధాన్యాలి,పచ్చి రొట్ట ఎరువులను భూమిలో కలియ దున్నడం వల్ల భూసారం పెరిగి, సూక్ష్మజీవులు అభివృద్ధి జరిగి, తేమ కలిగి ఉంతుందని,ఏ పంట వేసుకున్న అధిక దిగుబడులు వస్తాయని, దీనివల్ల రైతులు ఎరువులను తగ్గించుకోవచ్చని,అధిక పురుగు మందులు వాడడం వలన రైతులకు పెట్టుబడి పెరిగి పర్యావరణ కలుషితం కూడా ఎక్కువ అవుతుందని,అలాగే పంటకాలం అయిన తర్వాత పత్తిని తీసేసి పంట మార్పిడి చేసుకోవాలని,ఎండాకాలంలో లోతు దుక్కులు చేసుకోవాలనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో క్షేత్ర సిబ్బంది విష్ణువు, దమయంతి,రమేష్,సాయి కిరణ్,తిరుపతి,శ్రీనివాస్, సోనీ,మమత,రజిత,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సహచర ఫోటోగ్రాఫర్ కు ఆర్థికసాయం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) జూన్ 24:** రోడ్డు ప్రమాదంలో గాయపడిన మండల కేంద్రానికి చెందిన ఫోటోగ్రాఫర్ గందె ప్రదీప్ కు మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మండల ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ముప్పిడి సాంబ, జిల్లా ఉపాధ్యక్షుడు కొన్నె సతీష్, ప్రధాన కార్యదర్శి గంద్ర నవీన్,రాసమల్ల మల్లేష్, కొయ్యడ రాజు, పిట్టల మహేష్, బిర్రు సతీష్, ముసిపట్ల ధనుష్ తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609